


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






## బొబ్బిలి వీణకు మరో అరుదైన గుర్తింపు

- క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ ఐడెంటిటీ
- అసలైన కళాకారుల నైపుణ్యానికి గౌరవం

- వివరాలు 5 లో..



### ఇక నిరంతర కార్యక్రమంగా

# జలధార-జలహారతి

- తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళిక
- సాధారణం కంటే 39శాతం మేర లోటు వర్షపాతం సూచనలు
- ఎల్‌నినోపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు

2

*రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం అంచనాలను మించి ఉన్నందున, నీటి వనరుల పరిరక్షణతోపాటు తాగునీటి సరఫరా, పంటల రక్షణపై యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి 'జలధార-జలహారతి' కార్యక్రమ పురోగతిపై ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'జలధార-జలహారతి'ని తాత్కాలికంగా కాకుండా ఒక నిరంతర ప్రక్రియగా చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మందుస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాధారణం కంటే 39శాతం మేర లోటు వర్షపాతం సూచనలు ఉన్నాయని, ఎల్‌నినోపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కోరారు.*

# గొడ్డలి పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి

*సామాన్య కార్యకర్తలను సైతం సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీకి కార్యకర్తలే అసలైన బలం అని టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన 'కాఫీ కబుర్లు' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన యూనిట్ ఇన్‌చార్జులతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాలను సమతుల్యంగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటివారికైనా 'జీరో టాలరెన్స్' తప్పదని హెచ్చరించారు.*

- ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పాలి
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కార్యకర్తల్లో నాయకత్వ పటిమ పెంపొందిస్తాం
- క్రమశిక్షణ తప్పితే 'జీరో టాలరెన్స్'
- యూనిట్ ఇన్చార్జిలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

2



# 17 నుంచి ఏపీ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు

**అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**





అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శనివారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఉభయసభల 50వ వర్షాకాల సమావేశాలను సభాధ్యక్షుల పర్యవేక్షణలో నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ సమావేశాలు దాదాపు నాలుగు రోజుల పాటు సాగే అవకాశం ఉందని ప్రాథమిక సమాచారం. 17వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు శాసనసభ, ఉదయం పది గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. తొలిరోజైన 17వ తేదీ ఉదయం ఉభయ సభల బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఉభయ సభలను ఎన్ని రోజులు నిర్వహించాలి? ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన బిల్లులు,ప్రజా సమస్యలు, వర్షాకాలంలో తలెత్తే పరిణామాలు, ఇతర కీలక అంశాలపై చర్చించి తుది అజెండాను ఖరారు చేస్తారు.

### ఇంటింటా జాతీయ జెండా

# ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తి

- ఈ నెల 15 నుంచి 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్'
- 2047 లక్ష్యాల సాధనలో ప్రతి పౌరుడికీ భాగస్వామ్యం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

3



*'వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047' లక్ష్య సాధనలో ప్రతి పౌరుడినీ భాగస్వామిని చేస్తూ 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' అనే కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంలా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రజలు కేవలం ప్రభుత్వపథకాల లబ్ధిదారులుగా మిగిలిపోకూడదు.. రాష్ట్ర భవిష్యత్తును మార్చే స్టేక్ హోల్డర్లుగా మారాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజలను భాగస్వాములను చేయాలి.*

### వైసీపీ రాజకీయ పార్టీ కాదు...

# క్రిమినల్స్ ఫ్యాక్టరీ

- స్వార్థ రాజకీయాల కోసమే జగన్ 'అరాచక యాత్రలు'
- రాష్ట్ర భవిష్యత్తు కోసం 'గొడ్డలి పార్టీ'ని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలి: మంత్రి సవిత

4



### గొడ్డలి పార్టీపై

# ఉపాధ్యాయుల దండయాత్ర

- మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారానికి నిరసన
- కర్నూలు కొండారెడ్డి బురుజు వేదికగా ర్యాలీ

7



## ఇక నిరంతర కార్యక్రమంగా

# జలధార-జలహారతి

- తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళిక
- సాధారణం కంటే 39శాతం మేర లోటు వర్షపాతం సూచనలు
- ఎల్‌నినోపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): 'జలధార-జలహారతి'ని నిరంతర కార్యక్రమంగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం అంచనాలకు మించి ఉన్నందున నీటివనరుల పరిరక్షణ, తాగునీటి సరఫరా, పంటల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 'జలధార-జలహారతి'పై సీఎం శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. ఈపథకం కింద మొత్తంగా 82,865పనులను గుర్తించగా 79,826 పనులు పూర్తిచేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. మొత్తం రూ.3,409.35 కోట్ల పనులు మంజూరు చేసినట్టు తెలిపారు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు,ఫార్మ్ పాండ్లు, ట్రెంచ్‌ల తవ్వకం వంటి పనులను చేపట్టినట్టు స్పష్టంచేశారు. ఈ ఏడాది ఎల్‌నినో తీవ్రస్థాయిలో ప్రభావంచూపుతుందన్న అంచనాలు ఉన్నాయని,తద్వారా వర్షపాతం సాధారణం కంటే 39శాతం తక్కువగా నమోదయ్యేఅవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జూన్-డిసెంబరు మధ్య సాధారణ వర్షపాతం 867 మిల్లీమీటర్ల మేర నమోదవుతుందని,ప్రస్తుతం 525మి.మీ. మాత్రమే నమోదవుతుందన్న అంచనాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆగస్టులో 56శాతం మేర లోటువర్షపాతం ఉండే ప్రమాదం ఉందని చెప్పారు. రిజర్వాయర్ల నీటి నిల్వలపైనా ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ బేసిన్లలో ప్రస్తుతం 563.05 టీఎంసీల నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని...గత ఏడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీరు నిల్వ ఉందని వివరించారు. ఆగస్టు నుంచి భూగర్భజల మట్టాలు మరింత పడిపోయే అవకాశంఉందని అధికారులు తెలిపారు.ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే సూచనలు ఉండటంతో తాగునీటి నిల్వలు, సరఫరాపై పక్కాగా ప్రణాళికలు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి తదితర రిజర్వాయర్లలో తాగునీటి అవసరాల కోసం నీటిని నిల్వచేయాలని సూచించారు. నాగార్జున సాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాల తాగునీటి అవసరాలకు నీటి కేటాయింపులను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

### అందుబాటులోకి వచ్చిన నీటిని ఒడిసిపట్టండి

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవట్లేదని... ప్రాజెక్టుల్లోకి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించుకుని రిజర్వాయర్లను వీలైనంత మేర నింపాలని సూచించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తాగునీటి వసతి పూర్తిస్థాయిలో అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలకు నీరు సరఫరా చేసేందుకు ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు. వర్షాభావ పరిస్థితులున్నప్పటికీ ఇప్పటికే సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యతల మేరకు వినియోగిస్తూ పంటలకు అవసరమైన నీటి సరఫరా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో తక్కువ నీటి వినియోగంతో సాగుచేసే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. నీటి లభ్యత తగ్గిన పరిస్థితుల్లోనూ పరిశ్రమలకు అవసరమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ విషయంలో కలెక్టర్లు క్రియాశీలకంగా వ్యవహరించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

### పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు

వర్షాభావ పరిస్థితుల కారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పశువులకు అవసరమైన మేత, నీటి లభ్యతను నిర్ధారించడంతో పాటు అవసరమైనచోట్ల గోకులాలను సిద్ధం చేయాలని సూచించారు. పశు సంపదకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బందులను సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ అనేది నిత్యం జరగాలని చెప్పారు. వివిధ కారణాల వల్ల చాలా కాలంగా నీటి లభ్యత లేని చెరువులు, కాల్వలను గుర్తించి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు నీరు ఉన్న ప్రాంతాల నుంచి నీటి కొరత ఉన్న ప్రాంతాలకు మైక్రో బేసిన్ అనుసంధాన అవకాశాలను పరిశీలించాలన్నారు. సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.



# గొడ్డలి పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి

- ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పాలి
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కార్యకర్తల్లో నాయకత్వ పటిమ పెంపొందిస్తాం
- క్రమశిక్షణ తప్పితే 'జీరో టాలరెన్స్'
- యూనిట్ ఇన్చార్జిలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దిశానిర్దేశం



మంగళగిరి (చైతన్యరథం): ప్రతి సాధారణ కార్యకర్తలోనూ నాయకత్వ పటిమను పెంపొందించడమే లక్ష్యంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని,కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇన్చార్జిలతో ఆయన 'కాఫీ కబుర్లు'పేరిట ముచ్చటించారు.పార్టీ శ్రేణులకు అనేక విషయాలపై దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...'పార్టీ భావజాలాన్ని ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. కూటమి ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. మనం చేసే మంచిని మనం చెప్పుకోకపోతే ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మేప్రమాదం ఉందన్నారు. చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి అన్న చందంగా... గొడ్డలి పార్టీ పన్నే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి. డీఎస్సీ పరీక్షల నిర్వహణపై ఆ పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తే, మనం వాస్తవాలను సమర్థవంతంగా వివరించాం. అందుకే నేడు రిక్రూట్ అయిన ఉపాధ్యాయులే స్వయంగా గొడ్డలి పార్టీ తీరును నిలదీస్తూ ఆందోళనకు దిగారు' అని పేర్కొన్నారు.

### అభివృద్ధి-సంక్షేమమే మా మార్గం

రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమాలను సమతుల్యంగా తీసుకెళ్తున్నామని వివరించారు. పారదర్శకంగా వ్యవహరించి నిజం చెప్తే ప్రజలే మనకు తోడుగా నిలుస్తారనడానికి భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులే నిదర్శనమని గుర్తు చేశారు.

'సాధారణ కార్యకర్తకైనా, అగ్రనాయకుడికైనా పార్టీయే అత్యున్నతమైనది. నియోజకవర్గాల్లో జరుగుతున్న పరిణామాలను నేను నిరంతరం పర్యవేక్షిస్తున్నాను. కార్యకర్తలను పట్టించుకోక పోయినా, పార్టీ సూత్రాలకు వ్యతిరేకంగా నడుచుకున్నా 'జీరో టాలరెన్స్' అమలు చేస్తాం. యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూసే బాధ్యత నాది' అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకుల ప్రవర్తన ఓటింగ్‌పై ప్రభావం చూపుతుందని, రాబోయే ప్రతి ఎన్నికల్లోనూ ప్రతి బూత్ పరిధిలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## 13వ రోజుకు "ఇంటింటికీ తెలుగుదేశం"

- ఒక్కరోజే 3.56 లక్షల ఇళ్ల సందర్శన
- ఇప్పటివరకు 37.21లక్షల ఇళ్లకు పార్టీ శ్రేణులు
- 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' ఫలాలు

అమరావతి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అపూర్వ అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం - రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 13వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుండటంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోజురోజుకూ మరింత ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. కార్యక్రమంలో భాగంగా 13వ రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.56 లక్షల ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించా రు. దీంతో గత 13 రోజుల్లో మొత్తంగా 37.21 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఈ పర్యటనల్లో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతి ని, పేదలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబానికి వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయం లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలుతీరును, ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల విశేషాలను ప్రజ లకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు జిల్లా, నియోజక వర్గ, మండల, గ్రామస్థాయి పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ప్రతిచోటా పండుగ వాతావరణంలో టీడీపీ శ్రేణులు పర్యటిస్తున్నారు.

# ఇంటింటా జాతీయ జెండా
# ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తి

- ఈ నెల 15 నుంచి 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్'
- 2047 లక్ష్యాల సాధనలో ప్రతి పౌరుడికీ భాగస్వామ్యం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం): నేషన్ బిల్డింగ్‌లో ప్రతి పౌరుడినీ భాగస్వామిగా చేసేలా 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 79 ఏళ్లు పూర్తి చేసుకుని 80వ ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంలో... 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధన లక్ష్యాలను ప్రతి ఒక్కరూ నిర్ణయించుకునేలా ప్రజా భాగస్వామ్యంతో కార్యక్రమాలు రూపొందించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పార్టనర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ కార్యక్రమ రూపకల్పనపై శనివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 'పంద్రాగస్టు రోజన స్వాతంత్ర్య వేడుకల నిర్వహణతో పాటు... నేషన్ బిల్డింగ్ దిశగా ప్రజల్లో చైతన్యం రగిలించేలా కార్య క్రమాలు రూపొందించాలి. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజలను భాగస్వాములను చేయాలి. మై నేషన్, నేషన్ ఫస్ట్ అనే భావన ప్రతి ఇంటికీ చేరాలి. 2047లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేసేలా ప్రోత్సహిం చాలి. రాష్ట్ర, దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత, విద్యార్థులు కీలకపాత్ర పోషించేలా కార్యక్రమాలను డిజైన్ చేయాలి. గ్రామ స్థాయి నుంచి వివిధ రంగాల్లో లీడర్‌షిప్ ఎదిగేందుకు వేదికలను సృష్టించాలి. గ్రామాల్లో ఒకప్పుడు ఉన్న



స్వచ్ఛంద సేవా స్ఫూర్తిని పునరుద్ధరించాలి. దీనికి నేషన్ బిల్డింగ్ ఇన్ పార్టనర్స్ కార్యక్రమం వేదిక కావాలి. యువతలో ఉన్న ఆలోచనలను, ఎనర్జీలను నేషన్ బిల్డింగ్ కోసం ఉపయోగించుకోవాలి. ప్రజలు కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా.. రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనలో స్టేక్ హోల్డర్లుగా మారాలి. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమాన్ని మాస్ మూవ్‌మెంట్‌గా తీర్చిదిద్దాలి' అని సూచించారు. సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనిత, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు పలు జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.



## కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌కు సీఎం పరామర్శ

తాడేపల్లి (చైతన్యరథం): కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న బ్రహ్మం చౌదరిని తాడేపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని వైద్యులకు సీఎం చంద్రబాబు సూచించారు.









## సీఎం సారూ... సమస్యలు తీర్చండి

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలను సావధానంగా విన్నారు. వారు అందించిన అర్జీలు, వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.





# ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

- ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షానే ఉంటుంది
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- గట్టు మీద చెట్టు కార్యక్రమంలో ముఖాముఖి

అమరావతి/కురుపాం(చైతన్యరథం):రైతులు సంప్రదాయధాన్యం పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. శనివారం కురుపాం మండలంలోని రంగుపురం పంచాయతీ పరిధిలోని గురుగుబిల్లి గ్రామంలో గట్టు మీద చెట్టు కార్యక్రమంలో మంత్రి పాల్గొని రైతులతో నేరుగా ముఖాముఖిగా మాట్లాడివారి సమస్యలను తెలుసుకుంటూ పలు కీలక సూచనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూరైతుల అభివృద్ధి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ



ధ్యేయమని తెలిపారు. పంటల దిగుబడి పెంచడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ చేల గట్ల వెంట ఉపయోగకరమైన చెట్లను నాటడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చుని, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరి స్థితులు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, డిమాండ్ ఉన్న పంటల సాగు వైపు దృష్టి సారించాలని కోరారు. సాగునీటి భద్రత, ఆధునిక వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, విత్తనాల కొరత లేకుండా రైతులకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని హామీఇచ్చారు. సాగు వ్యయాన్ని తగ్గించి, ఆదాయాన్ని పెంచేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయడమే 'రైతన్న మీకోసం' ముఖ్య ఉద్దేశమని వివరించారు. వరితోపాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు మక్కువ చూపాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటల ద్వారా తక్కువ నష్టంతోపాటు ఎక్కువ లాభాలు గడించే అవకాశం ఉందన్నారు. రైతులకు నిరంతరం లాభాలు చేకూర్చడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యమని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాజకీయ పార్టీ కాదు... క్రిమినల్స్ ఫ్యాక్టరీ'

- స్వార్థ రాజకీయాల కోసమే జగన్ 'అరాచక యాత్రలు'
- కార్యకర్తలు, పేద యువతను బలి తీసుకుంటున్నారు
- బీసీ బిడ్డ దానయ్య కుటుంబాన్ని పరామర్శించకుండా నిందితులకు భరోసా ఇవ్వడం దారుణం
- రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ 'గొడ్డలి పార్టీ'ని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలి
- బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమంతోపాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఆశీస్సులతో విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పూర్తి సహకారం, లోకేష్ కష్టంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. పరిశ్రమలను ఆహ్వానిస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకా శాలను కల్పిస్తూ భావితరాల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేస్తున్నాం. గతంలో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచింది. హత్యా రాజకీయం, విధ్వంసం, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించింది. బడుగు,బలహీన వర్గాలు, దళితులపై దౌర్జన్యాలుచేస్తూ రాష్ట్రాన్ని భూస్థాపితం చేశారని మండిపడ్డారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధిచెప్పారు. రాష్ట్రానికి స్పష్టమైన రాజధాని ఉండాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుందని నమ్మి కూటమికి సంపూర్ణ మెజారిటీ కట్టబెట్టారు. ప్రజలు ఏ ఆశతోనైతే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు.

## రాజకీయం కోసం ఎంతకైనా తెగిస్తారు

గొడ్డలి పార్టీ అధినేత జగన్‌రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారు.. వైసీపీ కార్యకర్తలు ఈ విషయాన్ని గ్రహించి అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు ఒక్కసారి ఆలోచించు కోవాలి. మీరు పాము పడగ కింద ఉన్నామనే విషయాన్ని గుర్తుం చుకోవాలి. శవయాత్రలు, పాదయాత్రల పేరుతో జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకునేలా రెచ్చగొడుతున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను వాడుకోవడం ఆయనకు అలవాటుగా మారింది. బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నారు. కానీ, నాటి మహా నాయకుడు ఎన్టీఆర్ కాలం నుంచి నేటి లోకేష్ బాబు గారి వరకు టీడీపీ ఎల్లప్పుడూ బలహీన వర్గాలను గుండెల్లో పెట్టుకుని ఆదుకున్నాయి. బీసీలు అంటే కేవలం బ్యాక్‌వర్డ్ కులాలు కాదు, రాష్ట్రానికి నిజమైన బ్యాక్‌బోన్ (వెన్నెముక) అని మా ప్రభుత్వం నమ్ముతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేష్ ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే "వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంతో పనిచేస్తున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ఈ రెండేళ్ల కూటమి సుపరిపాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం పరుగులు పెడు తోంది. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమం అందిస్తున్నామని వివరించారు.

## నేరస్తులకు మద్దతుగా జగన్‌రెడ్డి

వైసీపీ అనేది ఒక రాజకీయ పార్టీ కాదు, అది కేవలం నేరస్తుల ముఠా అని మండిపడ్డారు.పలాసాలో పేద గొర్రెల కాపరి, నిరుపేద కుటుంబానికి చెందిన దానయ్య యాదవ్‌ను పొట్టనబెట్టుకుంటే, ఆ కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదు. పైగా హంతకులకు వెళ్లి భరోసా ఇస్తున్నారు. చనిపోయిన వ్యక్తికి 44ఏళ్లు దాటాయని తెలిగ్గా మాట్లాడటం దారుణం. వైఎస్ అవినాష్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, అంబటి రాంబాబుల వయసెంత? జోగి రమేష్ వయసెంత? కుర్చీ ఎక్కడానికి, పదవులు అనుభవించ దానికి మీ వయసులు



సరిపోతాయి కానీ, చనిపోయిన బీసీ బిడ్డ వయసు మాత్రం మీకు తక్కువగా అనిపించిందా? అని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తికి 44 ఏళ్లు అని చిన్నచూపు చూస్తూ, నిందితులను కాపాడేందుకు ప్రయత్నించడం బీసీ, బడుగు, బలహీన వర్గాల పట్ల జగన్‌కున్న అసలైన నైజానికి నిదర్శనం. అలాగే శ్రీకాకుళం పర్యటనలో వైసీపీ నేత చింత రవి ఏకంగా విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా పోలీసుపైనే దౌర్జన్యానికి పాల్పడితే మాజీ మంత్రి అంబటి రాంబాబు చట్టాన్ని గేలి చేస్తూ పోలీసులపై నిత్యం దాడికి దిగుతున్నాడు. దేవరపల్లి యాత్రలో వైసీపీ కార్యకర్తల రచ్చ వల్ల చిరు వ్యాపారి గద్దం మునేశ్వరరావు ప్రాణాలు కోల్పోయారు. పల్నాడులో సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారు కిందే పడి నలిగిపోతే కనీసం ఆసుపత్రికి తరలించే మానవత్వం కూడా చూపలేదు. ఆ పర్యటనలో అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోవడంతో ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని మధు అనే యువకుడు ప్రాణాలు విడిచాడు.

## అధికారం కోసం సొంత వారినైనా బలి చేస్తారు

వైసీపీ అంతర్గత విభేదాలతో జయవర్ధన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్, రాంబాబు, కడపలో జగన్ మేనమామ చేతుల్లో దస్తగిరి, మాచర్లలో పిన్నెల్లి వెంకట్రామరెడ్డి ముఠా చేతిలో చెన్నారెడ్డి బలయ్యారు. వివేకానందరెడ్డి హత్య విషయం అందరికంటే ముందే జగన్‌కే తెలుసని వైఎస్ సునీతమ్మ స్పష్టంగా చెప్పారు. అధికారం కోసం సొంత బాబాయి నైనా, నమ్ముకున్న కార్య కర్తనైనా బలితీసుకోవడానికి వైసీపీ వెనుకాడదని ఈ ఘటనలు రుజువు చేస్తున్నాయి. బడుగు, బలహీన వర్గాలు అన్ని రంగాల్లో ఎదగడానికి తెలుగుదేశం పార్టీయే పునాది వేసింది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఈ రెండేళ్లలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి వేగవంతంగా సాగుతున్నాయి. వైసీపీ రెచ్చగొట్టే రాజకీయాలను బడుగు వర్గాలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## బీసీలకు కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం

తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారకరామారావు గారి హయాం నుండి నేటి వరకు బీసీలకు, బడుగు బలహీన వర్గాలకు అగ్రతాంబూలం ఇస్తున్న ఏకైక పార్టీ తెదేపానేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి వల్లనే ఈరోజు దేశంలోనే అత్యధికంగా పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తరలివస్తున్నాయని, దీని ద్వారా ఎక్కువగా లబ్ధి పొందేది బడుగు, బలహీన వర్గాల యువతేనని తెలిపారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం పెట్టిన మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే. కుల మతాలకు అతీతంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ మెగా డీఎస్సీ ద్వారా వేలాది మంది బీసీ, నిరుపేద నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించి లబ్ధి పొందారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, సంపూర్ణ మద్యపాన నిషేధం, రూ.3,000 పెన్షన్ అంటూ ప్రజల ను దారుణంగా మోసం చేశారు. కంపెనీలు పెట్టేందుకు వచ్చే వారిని బెదిరించి, ఉన్న పరిశ్రమలను తరిమేసి రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కి నెట్టారు. ఈ దారుణ పరిస్థితికి కారణం 'గొడ్డలి పార్టీ' వైసీపీయే. పరిశ్రమలు, పెట్టుబడులు ఊరికే రావు. చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఎయిర్‌పోర్ట్, రోడ్, పోర్ట్ కనెక్టివిటీ పెంచడం, సరళమైన అనుమతులు ఇవ్వడం, ఇన్సెంటివ్‌లు అందించడంతో పాటు 'స్కిల్ డెవలప్‌మెంట్' ద్వారా యువతకు శిక్షణ ఇస్తుండటంతో పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తూనే.. ఒకపక్క 'రైజింగ్ రాయలసీమ', మరోపక్క ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోంది. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే, అలజడులు రేపే ఈ గొడ్డలి పార్టీని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.

# గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు
- ఏజెన్సీ యువతకు విద్య, ఉద్యోగావకాశాలు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

పార్వతీపురం(చైతన్యరథం): గిరిజనుల హక్కులు, సంక్షేమం, ఆర్థిక పురోగతి, సర్వతోముఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పార్వతీపురం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఐటీడీఏ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణితో కలిసి పాల్గొన్నారు. ముందుగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గిరిజనుల సంక్షేమం మాటల్లో కాదు.. చేతల్లో చూపించేలా కూట మి ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు.



## డోలీ మోతలకు శాశ్వత ముగింపు

గతంలో 'తల్లి బాట' కార్యక్రమం ద్వారా రూ.1,065 కోట్లతో సుమారు 1,000 కిలోమీటర్ల మేర తారు రోడ్లు నిర్మించామని తెలిపారు. ప్రస్తుతం రెండోవిడతలో రూ.2,600కోట్లు కేటాయించగా ఇప్పటికే రూ.900కోట్లు ఖర్చుచేసినట్టు వెల్లడించారు.రహదారి సౌకర్యం లేక గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు డోలీలపై ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితికి శాశ్వతంగా ముగింపు పలకడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఏజెన్సీ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత

గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలను మరింత పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా 16వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయగా అందులో 2,200కు పైగా ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన గిరిజన యువతకు దక్కాయని వెల్లడించారు. జీవో నెంబర్-3 విషయంలో గిరిజనులకు న్యాయంజరిగేలా ప్రభుత్వం న్యాయపరమైన మార్గా ల్లో ముందుకు సాగుతోందని తెలిపారు. గిరిజనులకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం చట్టపర మైన, న్యాయపరమైన విధానాల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలకు తావులేదు డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తూ ఓర్వలేక విషం చిమ్ముతున్న జగన్ అండ్ కోఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు. లక్షలాది మంది నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్‌కు మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కులేదని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించి మెగా డీఎస్సీ ద్వారా భారీగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు. యువతకు ఉద్యోగాలు వస్తుండటాన్ని చూసి ఓర్వలేకనే గొడ్డలిపార్టీ నాయకులు మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీపై నారా లోకేష్ సవాల్ విసిరిన సమయంలో జగన్‌రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా కూటమి ప్రభు త్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాలకు సహకరించాలని హితవు పలికారు.

## ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.నేరడి బ్యారేజ్,తోటపల్లి ప్రాజెక్టుల పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు వంటి మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడంతోపాటు యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. గిరిజనుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ఆర్థికం గా స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న 'ఆపరేషన్ గజ' రంగంలోకి కుంకీ ఏనుగులు



విజయనగరం: జిల్లాలో ఏనుగుల గుంపు సంచారంతో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు అటవీశాఖ 'ఆపరేషన్ గజ'ను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను రంగంలోకి దించింది. బొబ్బిలి మండలం రాముడువలస పొలిమేరలో తిష్టవేసిన గజరాజుల గుంపును కట్టడి చేసేందుకు అభిమన్యు, జయంతి అనే కుంకీ ఏనుగులను అధికారులు అక్కడికి తరలించారు. ఇప్పటికే అటవీ ఏనుగులను కట్టడి చేసేలా ప్రత్యేక శిక్షణ పొందిన ఈ గజరాజులను అటవీ ఏనుగుల గుంపుతో మమేకం చేసేందుకు ప్రయత్ని స్తున్నారు. అభిమన్యు, జయంతి కుంకీ ఏనుగులను అటవీ ఏను గుల గుంపునకు దగ్గరగా తీసుకెళ్లి వాటి ప్రవర్తనను పరిశీలి స్తున్నారు. కుంకీలకు స్థానిక గజరాజులు అలవాటు పడేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటుచేసుకోకుండా అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఒక్కసారిగా గుంపును తరిమివేయడం కాకుం డా వాటి కదలికలను నిశితంగా పరిశీలిస్తూ కుంకీ ఏనుగుల సహాయంతో వాటిని నియంత్రించే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ఏనుగుల గుంపు పంట పొలాల్లోకి ప్రవేశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాత్రివేళల్లో వాటి సంచారంతో గ్రామీణ ప్రాంతాల్లో భయాందోళనలు నెల కొంటున్నాయి. ఈ నేపథ్యంలో కుంకీ ఏనుగులను రంగంలోకి దించడం ద్వారా గజరాజుల కదలికలను నియంత్రించవచ్చని అధికారులు భావించారు. ఈ మేరకు అటవీ ఏనుగుల గుంపుతో కుంకీలు మమేకం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని డీఎఫ్‌వో ప్రసన్న తెలిపా రు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏనుగులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

# అనకాపల్లిలో అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభించిన శాప్ ఛైర్మన్ రవినాయుడు




అనకాపల్లి(చైతన్యరథం): పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో అనకాపల్లి జిల్లా స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్స కార్యక్రమానికి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌తో కలిసి ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని యువ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడమే అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోటీలను అండర్-17, అండర్-23 రెండు వయసుల విభాగాల్లో మొత్తం 12 క్రీడాంశాల్లో అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 లక్షల మంది క్రీడాకారులు ఈ పోటీ ల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఇంత పెద్దసంఖ్యలో యువ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం రాష్ట్రంలో క్రీడల పట్ల పెరుగు తున్న ఆసక్తికి నిదర్శనమని చెప్పారు.

అనకాపల్లి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని, రాష్ట్రం లోని అన్ని జిల్లాలతో పోలిస్తే అనకాపల్లి జిల్లాలో అత్యధిక స్థాయి లో రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. అనంతరం యోగాసన, తైక్వాండో క్రీడలకు సంబంధించిన డెమోలను ఆసక్తిగా వీక్షించారు. క్రీడాకారుల ప్రదర్శనలను అభినందించి అనంతరం బాక్సింగ్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ బాలాజీ, గవర కార్పొరేషన్ ఛైర్మన్ సురేంద్ర, బోర్డు సభ్యులు బుచ్చిరాజు, రమేష్, పెద్దఎత్తున వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్‌లో 108 సేవలు ముగ్గురి ప్రాణాలు కాపాడిన సిబ్బంది






శ్రీకాకుళం(చైతన్యరథం): ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించే దుకు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108అంబులెన్స్ సేవలు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని 108 అత్యవసర సేవల సిబ్బంది గోల్డెన్ అవర్‌లో స్పందించి కాపాడారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సకాలంలో ప్రథమ చికిత్స అందించారు.వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి అవసరమైన చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. దీని ఫలితంగా ప్రాణాపాయం తప్పి ముగ్గురు క్షతగాత్రులు సురక్షితంగా ఉన్నారు. 108 అత్యవసర సేవల సిబ్బంది సమయానుకూలంగా స్పందించి ప్రాణాలు కాపాడటం అభినందనీయం. ప్రజలు ప్రమాద సమయంలో వెంటనే 108కు కాల్ చేయాలని, సమయం వృథా చేయకుండా సహకరించాలని అధికారులు కోరారు.

## వివేకా కేసులో కీలక అంశాలపై దర్యాప్తు
# రాష్ట్రపతికి వైఎస్ సునీత సంచలన లేఖ



కడప(చైతన్యరథం): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి సంచలన లేఖ రాశారు. ఏడేళ్లు దాటినా ఈ కేసు మిస్టరీ ఇంకా తేలలేదని పేర్కొన్నారు. 'ఆ నాలుగు కీలక అంశాలపై' దర్యాప్తు జరగాల్సి దేనని ఆమె విజ్ఞప్తి చేశారు. హత్య జరిగి ఏడేళ్లవుతున్నా ఇందుకు సంబంధించిన ఆయుధం ఇంకా దొరకలేదని తెలిపారు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.కోట్ల మనీ ట్రయల్, హత్య వెనుక ఉన్న 'పెద్ద కుట్ర' కోణాన్ని పూర్తిగా వెలికితీయాలని విన్నవించారు. మరణవార్త బయటకు రాకముందే వైఎస్ జగన్‌రెడ్డికి ఎలా తెలిసింది? అని ప్రశ్నించారు. సీబీఐ అఫిడవిట్ ఆధారంగా ఈ కేసును విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఇంకా ఉన్న 'అస్పష్ట అంశాలపై' విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో గతంలో అప్పీల్ చేశానని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ - తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలకు కూడా లేఖ ప్రతులను పంపించారు.

# బొబ్బిలి వీణకు మరో అరుదైన గుర్తింపు

- క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ ఐడెంటిటీ
- అసలైన కళాకారుల నైపుణ్యానికి గౌరవం



బొబ్బిలి(చైతన్యరథం): చారిత్రాత్మకమైన బొబ్బిలి వీణకు మరో అరుదైన గుర్తింపు లభించింది. ఇటీవల భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారం భించేందుకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏకండీ పనసకలపతో తయారుచేసిన సంగీత బొబ్బిలి వీణను సీఎం చంద్రబాబు బహూకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఏపీ హస్తకళలపై క్యూఆర్ కోడ్‌ను పొందుపరచాలని నిర్ణయించడం, అందులో బొబ్బిలి వీణకు మొదటి స్థానం దక్కడం విశేషం. బొబ్బిలి వీణ ఓ కళాఖండంలా అందరూ గౌరవిస్తారు. బొబ్బిలి, బాడంగి మండలం వాడాడ గ్రామాలకు చెందిన కళాకారులు తయారుచేసే ఈ వీణల గురించి సమగ్రంగా తెలుసుకునే విధంగా ఈ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేయనున్నారు. దాని విశిష్టత, సాంస్కృతిక చరిత్ర, తయారు చేసిన కళాకారుని పేరు, అతని కళానైపుణ్యం, ఏ ముడిసరుకుతో తయారు చేశారు వంటి వివరాలను కొనుగోలుదారులు సులభంగా తెలుసుకునే అవకాశా న్ని కల్పించారు. క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌లో స్కానింగ్ చేయగానే ఆ కళా ఉత్పత్తికి సంబంధించిన సమగ్ర సమాచారం అంతా అందులో స్పష్టంగా తెలుస్తుంది. బొబ్బిలి వీణతో పాటు కలంకారి పెయింటింగ్స్ అయిన సంపూర్ణ రామాయణం, మహా భారతం, శ్రీకృష్ణలీల, మత్స్యావతారం, సవర ఆదివాసీ పెయిం టింగ్స్ సహా మొత్తం 8 ఐకానిక్ హస్తకళా ఉత్పత్తులకు క్యూఆర్ కోడ్‌ను అధికారులు కేటాయించడంపై కళాకారులతో పట్టణానికి చెందిన పలువురు సాంస్కృతికాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది**

**- బొబ్బిలి వీణల కేంద్రం ఇన్‌చార్జి సర్వసిద్ధి రామకృష్ణ**

గతంలో అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన బిల్‌క్లింటన్ దగ్గర నుంచి నేడు మన ప్రధాని నరేంద్ర మోదీ వరకూ మనసును దోచుకున్న బొబ్బిలి వీణకు ఏడేళ్ల క్రితం భౌగోళిక గుర్తింపు లభించింది. గత ఏడాది ఒక జిల్లా-ఒక ఉత్పత్తి అనే కాన్సెప్ట్ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. బొబ్బిలి వీణల ప్రాచుర్యానికి స్థానిక రాజవంశీయులు ఎంతో కృషి చేశారు. స్థానిక ఎమ్మెల్యే బేబీనాయన అసెంబ్లీలో కళాకారుల అవస్థలను ప్రస్తావించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వీణల తయారీకి అవసరమైన పనస కలపను వెంటనే మా కేంద్రానికి పంపిం చారు. ఈ నెలలో ఆ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించను న్నాం. ఇప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా కళాకారుల గురించి, కళా ఖండం నేపథ్యం గురించి ప్రపంచానికి తెలియజేసే విధంగా టెక్నాలజీని అందుబాటులోనికి తేవడం మా అదృష్టంగా భావిస్తు న్నాం. ఈ రకమైన ప్రోత్సాహం నేటి తరం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. గొల్లపల్లిలోని వీణల కేంద్రానికి కూడా కళాత్మకమైన హంగులను సమకూర్చితే సందర్శకులను మరింతగా ఆకట్టుకుంటుంది.

# ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి!

ఒకప్పుడు ఆ గడ్డపై కాలుపెడితే చాలు కార్మికోద్యమ ధ్వానాలు, ఎర్రజెండాల రెపరెపలు, నిరసన గళాలు,రాజకీయ ఉత్కంఠ, నిత్యపోరాటాలకు మారుపేరుగా నిలిచిన మంగళగిరి నేడు తన సహజ లక్షణాలను పూర్తిగామార్చుకొన్నది.రాజకీయ రణక్షేత్రంగా ముద్రపడిన మంగళగిరి నేడు అద్భుతమైన ప్రగతి పథంతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సరికొత్త తలమానికంగా నిలుస్తూ నేడు దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. అభివృద్ధి పథంలో సరికొత్తవెలుగులతో మంగళగిరి రూపురేఖలు సమూలంగా మారుతున్నాయి.పారిశ్రామిక పురోగతికి, మౌలికవసతుల కల్పనకు కూడా ఈ ప్రాంతం కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ప్రజాదరణతోపాటు పరిపాలనా దక్షత తోడవ్వడంతో మంగళగిరి నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకుసాగుతోంది. ప్రజల భాగస్వామ్యంతో మంగళగిరిని దేశంలోనే నెంబర్-1 నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఐటీ-విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శ్రమిస్తున్నారు. సింగపూర్ తరహాలో మంగళగిరిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రోడ్లు, విద్యుత్, రవాణా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఒక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం హామీలు సరిపోవు. దూరదృష్టి ఉండాలి.దాన్ని కార్యాచరణగా మార్చే సమర్థత ఉండాలి. ప్రజల సమస్యలను అర్థం చేసుకొనే హృదయం ఉండాలి. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా భావించే సంకల్పం ఉండాలి. ఈ నాలుగు లక్షణాలు ఉంటేనే ఒక ప్రాంతం రూపురేఖలు మారుతాయి. మంగళగిరి నియోజకవర్గంలో కనిపిస్తున్న మార్పును ఆ కోణంలో చూడాల్సిన అవసరం ఉంది. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా మార్చడం కేవలం ఒక కల కాదు, స్పష్టమైన ప్రణాళిక, నిబద్ధతతో సాధ్యమయ్యే లక్ష్యం. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమష్టిగా కృషి చేస్తే మంగళగిరి కేవలం రాష్ట్రానికే కాకుండాదేశానికే ఒక రోల్‌మోడల్ నియోజకవర్గంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### యావత్ రాష్ట్ర భవిష్యత్తుకు ఒక అద్దం పడుతున్న ప్రగతి చిత్రం!

రాజకీయాల్లో గెలుపు ఒక మైలురాయి మాత్రమే. తర్వాత ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం అసలు పరీక్ష. ఆ పరీక్షలో నిలవాలంటే ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు కనిపించాలి. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఆ దిశగా సాగుతున్నాయి. అధికారులతో నిరంతర సమీక్షలునిర్వహించడం,గ్రామాల నుంచి పట్టణాల వరకు మౌలికవసతులపై దృష్టి పెట్టడం ద్వారా మంగళగిరి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు ఆయన. మౌలికవసతుల అభివృద్ధి ఏ ప్రాంతానికైనా బలమైన పునాది. రహదారుల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాలు, తాగునీటి సదుపాయాల విస్తరణ వంటి పనులు ప్రజల నిత్యజీవితాన్ని సులభతరం చేసే అంశాలు. విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల పెంపు,డిజిటల్ విద్య, ఆధునిక తరగతి గదులు, విద్యా ర్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడం వంటి చర్యలు భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా చూడాలి. అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందించే ప్రముఖ ఆసుపత్రులు ఎయిమ్స్ వంటివి ఇక్కడ కొలువుదీరడంతో ఈ ప్రాంతం వైద్యరంగానికి ప్రధాన కేంద్రంగా రూపాంతరం చెందుతుంది.ఆరోగ్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలను బలోపేతం చేయడం, ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడం అభివృద్ధిలో కీలక భాగం. మంగళగిరి చేనేత బ్రాండ్‌కు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడం,కార్మికులకు ఆధునిక డిజైన్లపై శిక్షణ,ఆర్థిక సహాయం అందించడం, మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కోసం చేపడుతున్న కార్యక్రమాలుస్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వగలవు. మంగళగిరి భౌగోళికంగా అమరావతి రాజధాని ప్రాంతానికి సమీపంలో ఉండటం వల్ల పరిశ్రమలు, సేవారంగం, విద్య, ఆరోగ్య రంగాల్లో మరిన్ని అవకాశాలు ఏర్పడే పరిస్థితి ఉంది. ఈ అవకాశాలను అభివృద్ధిగా మలచడం నాయకత్వ సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. ఒక నియోజక వర్గాన్ని ఆదర్శంగా నిలబెట్టేది ఒక్క భారీ ప్రాజెక్టు కాదు. ప్రజల దైనందిన జీవితంలో కనిపించే చిన్న చిన్న మార్పుల సమా హారమే. అభివృద్ధి రాజకీయ




నినాదంగా కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే నిరంతర ప్రక్రియగా కొనసాగితేనే ఆ ప్రాంతం నిజమైన ఆదర్శ నియోజకవర్గంగా నిలుస్తుంది. ఒకప్పుడు తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన ప్రజలు, నేడు అభివృద్ధి ఫలాలను అందుకోవడంలో భాగస్వాములవుతున్నారు. ఇది కేవలం ఆలోచనా విధానంలో వచ్చిన విప్లవాత్మక మార్పు. పోరాటాల ద్వారా చైతన్యాన్ని నేర్పిన మంగళగిరి..నేడు ప్రగతి ద్వారా సమగ్రాభివృద్ధికి బాటలు వేసుకుంటుంది. నిరసనల నుంచి నిర్మాణాత్మక అభివృద్ధి వైపు మంగళగిరి సాగిస్తున్న ఈ ప్రయాణం కేవలం ఒక నియోజకవర్గం రూపాంతరం మాత్రమే కాదు..యావత్ రాష్ట్ర భవిష్యత్తుకు ఒక అద్దం పడుతున్న సజీవ ప్రగతి చిత్రమని చెప్పాలి.

### రెండేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు

రెండేళ్లుగా మంగళగిరి నియోజకవర్గంలో జరుగుతున్న కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చూస్తే మంగళగిరి, నులకపేట, ఉండవ ల్లి, దుగ్గిరాలలో నాలుగు అన్న క్యాంటీన్ల ఏర్పాటు, నిడమర్రులో దేశం గర్వించే మోడల్ స్కూల్, 3 వేల పేద కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ, చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, గ్రంథాలయం ఆధునికీకరణ (డిజిటల్ లైబ్రరీ), దుగ్గిరాల మంగళగిరి తెనాలి రోడ్డు నిర్మాణం, తాడేపల్లి మహానా డులో రిటైనింగ్ వాల్ నిర్మాణం, పెదవడ్లపూడి హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకం పూర్తి, దివిస్ లేబరేటరీవారి సహకారంతో నియోజకవర్గంలో 30వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీలో పార్కు పూర్తి, కొండపనేని పార్క్ పూర్తి, వైట్ ఫీల్డ్ పార్క్ పూర్తి, కాజ గ్రామంలో ఈస్ట్ లేక్ పార్క్ పూర్తి, టిడ్కోలో నిర్మాణం దశలో మెగా పార్క్, పెద్దఎత్తున స్వచ్ఛ మంగళగిరితో పారిశుధ్య పనుల నిర్వహణ,వెయ్యి టన్నుల పైగా చెత్త తొలగింపు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.147 కోట్లతో ప్రణాళిక, రూ.1673.51 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, ఏసీఏ స్టేడియం అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వం సహకారంతో రైల్వే స్టేషన్ అభివృద్ధి, రూ.393.74 కోట్లతో డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టుకు శ్రీకారం, పెనుమాక బాలుర వసతిగృహం నిర్మాణం, ఎస్సీ బాలికల వసతిగృహం నిర్మాణం, దుగ్గిరాల ఎస్సీ బాలికల వసతిగృహం నిర్మాణం, కంఠంరాజు కొండూరు శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం రూ.11కోట్లతో అభివృద్ధి, దాదాపు 100 స్మశాన వాటికలకు సొంత నిధులతో అభివృద్ధి చేయడం, ఇప్పటికే 20 స్మశానాల అభివృద్ధి పనులు పూర్తి, దేవేంద్రపాడు-తాడేపల్లి బీటీ రోడ్డు నిర్మాణం, దేవేంద్రపాడు-శృంగారపురంరోడ్డు పనులు,చిలువూరు -కంఠంరాజు కొండూరు రోడ్డు పనులు, దుగ్గిరాల - ఈమని రోడ్డు పనులు పూర్తి, పెదపాలెం - పెదకొండూరు బీటి రోడ్డు నిర్మాణం, దుగ్గిరాల గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణం, మోరంపూడి - పేరకలపూడి రోడ్డు నిర్మాణం, దుగ్గిరాల మండలంలో పెద్దఎత్తున డొంకరోడ్డు పనులు, మంగళగిరి నిడమ ర్రు ఆర్‌ఓబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) నిర్మాణం, తాడేపల్లి సీతానగరంలో లోకేష్ సొంతనిధులతో కర్మకాండల సత్రం నిర్మాణం, స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు,తాడేపల్లి నులకపేటలో ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో కమ్యూనిటీ హాల్, చిన్నకాకానిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి, పెదవడ్లపూడిలో నిర్మాణంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, రత్నాల చెరువులో నిర్మాణంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటివి ఉన్నాయి.

### ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన

రెండు సంవత్సరాల కూటమి పాలనలో ఆరు సార్లు మెగా జాబ్ మేళా నిర్వహణ ద్వారా 3,448 మందికి ఉద్యోగ అవకాశాల కల్పన, దుగ్గిరాల, పేరకలపూడి, వడ్డేశ్వరం స్కూల్స్‌లో సీఎస్ఆర్ నిధులతో అదునాతన ఈ టాయిలెట్స్ ఏర్పాటు, సీఎస్ఆర్ నిధులు రూ.90 లక్షలతో నియోజకవర్గంలో స్కూల్స్‌కు మరమ్మతుల నిర్వహణ, నియోజకవర్గంలో పలుచోట్ల ఈ టాయిలెట్స్ ఏర్పాటు (మంగళగిరి కాళిమాత సర్కిల్, న్యూ బస్టాండ్, కుంచనపల్లి, త్వరలో పలు చోట్ల ఏర్పాటుకు సన్నాహాలు) శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో రూ.30లకు బిందె పానకం అమలు, నియోజ కవర్గంలో అకాలవర్షాల వల్ల దెబ్బతిన్న చేనేత కుటుంబాలకు రూ.25 వేల ఆర్థిక సాయం, మగ్గాలు ఉన్న నేతన్న కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేయడం, స్కిల్ సెన్సెస్ ప్రాజెక్టును మంగళగిరి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టడం, పెద్దఎత్తున సిమెంట్ రోడ్ల నిర్మాణం, నాలుగు వరుసల రహదారిగా మంగళగిరి- తెనాలి నారాకోడూరు రోడ్డు - పనులు త్వరలో ప్రారంభం, మహిళలకు కుట్టుమిషన్‌లో శిక్షణకు సచివాలయాల వారీగా దరఖాస్తుల స్వీకరణ, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు, ఎకో పార్క్ వాకర్స్ కోసం 5 లక్షల సొంత నిధులు వెచ్చించడం, ఉదయం వాకింగ్ చేసుకునేలా ఏర్పాటు, ఇప్పటికే రెండు పర్యాయాలు సొంత నిధులతో చెల్లింపులు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్‌కు సొంత నిధులతో మోటారు, పైప్‌లైన్‌ల మరమ్మతులు, అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు, అదనపు సౌకర్యాల కల్పన, పెనుమాక టిడ్కో గృహాలకు తాగునీటి పైప్‌లైన్‌ల ఏర్పాటు, పెనుమూలిలోగ్రంథాలయం నిర్మాణం పూర్తి, కుంచనపల్లి శివాలయం అభివృద్ధి, బేతపూడి శివాలయం అభివృద్ధి, కురగల్లు శివాలయం అభివృద్ధి, ఆత్మకూరు వేణుగోపాలస్వామివారి దేవస్థానం అభివృద్ధి, తాడేపల్లి సిమెంట్ ఫ్యాక్టరీలో సీతారామాంజయస్వామి ఆలయం అభివృద్ధి ఉండవల్లిలో స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం (సీఆర్‌డీఏ), పెనుమాకలో రిజర్వాయర్ నిర్మాణం (సీఆర్‌డీఏ), నీరుకొండలో రిజర్వాయర్ నిర్మాణం (సీఆర్‌డీఏ), పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి, ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నియోజక వర్గంలో రాణిస్తున్న క్రీడాకారులకు నగదు బహుమతులు, పెదవడ్లపూడిలో రెండు హిందూ స్మశాన వాటికలకు సొంత నిధులతో సదుపాయాల కల్పన, చినపెదవడ్లపూడిలో హిందూ స్మశాన వాటికకు సొంత నిధులతో సదుపాయల కల్పన, తాడేపల్లి మండలం మెల్లంపూడిలో ఈద్గా అభివృద్ధికి రూ.7 లక్షల సొంత నిధులు అందజేత, దుగ్గిరాల మండలం చిలువూరు ఈద్గా నిర్మాణం నిమిత్తం రూ.10 లక్షల నిధులు, తాడేపల్లి పోలకంపాడు ముస్లిం బరియల్ గ్రౌండ్ సొంత నిధులతో అభివృద్ధి, మంగళగిరి నూర్ మస్జీద్‌కు రూ.5 లక్షల సొంత నిధులతో లిఫ్ట్ నిర్మాణం, దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు ముస్లిం షాదీఖానా స్లాబు, మరమ్మతుల నిమిత్తం రూ.10 లక్షల సాయం, నులకపేట నూరాని మస్జీద్‌కు సొంత నిధులతో బోర్, పైప్‌లైన్ నిర్మాణం.

### మాటల రాజకీయాల నుంచి చేతల రాజకీయాల వైపు..

పాత మంగళగిరి హజరత్ అలీ పీర్ల పంజా భవన నిర్మాణానికి రూ.2.5 లక్షలు అందజేత, తాడేపల్లి ముగ్గురోడ్ జెండా చెట్టు చుట్టూ ప్రహరీ గోడ సొంత నిధులతో నిర్మాణం, యర్రబాలెం ముస్లిం బరియల్ గ్రౌండ్‌కు 300 ట్రాక్టర్ల మట్టితో లెవెలింగ్, ఎంటీఎంసీ నిధులతో యర్రబాలెం ముస్లిం బరియల్ గ్రౌండ్ అభివృద్ధి, దుగ్గిరాల మండలం చిలువూరులో మైనారిటీ కాలనీలో రూ.35 లక్షల ప్రభుత్వ నిధులతో 10 సీసీ రోడ్లు పూర్తి, దుగ్గిరాల మండలం చిలువూరులో మైనారిటీ కాలనీలో రూ.35 లక్షలతో సీసీ డ్రైన్‌ల నిర్మాణం (రూ.15 లక్షల మండల పరిషత్ నిధులు, రూ.25 లక్షల జడ్పీ నిధులు), పెనుమూలి బరియల్ గ్రౌండ్ లెవెలింగ్‌కు రూ.3 లక్షలతో ప్రణాళిక, తుమ్మపూడిలో ఈద్గా నిర్మాణానికి ప్రతిపాదనలు, మంగళగిరిలో షహెన్ షాకు సొంత నిధులతో ఇంటి నిర్మాణం, చినకాకానిలో పునీత జోసెఫ్ చర్చికి సొంత నిధులతో రూ.7 లక్షల విలువైన గ్రానైట్ అందజేత, ఆత్మ కూరు క్రీస్తు కరుణాలయం చర్చికి సొంత నిధులతో రూ.15 లక్షల విలువైన గ్రానైట్ అందజేత, దుగ్గిరాల మన్న చర్చికి సొంత నిధులతో గ్రానైట్ అందజేత, పాత మంగళగిరిలో ఆర్సీఎం చర్చికి సొంత నిధులతో గ్రానైట్ అందజేత,నూతక్కి తెలుగుబాప్టిస్ట్ చర్చ్ కి సొంత నిధులతో గ్రానైట్ అందజేత, తాడేపల్లి నవోదయ కాలనీ లో 2 పార్క్‌ల అభివృద్ధి, మంగళగిరి బ్యాంక్ కాలనీ, టిప్పర్ల బజార్‌లలో పార్క్‌ల అభివృద్ధి పనులు పూర్తి, కొనసాగుతున్న దుగ్గిరాల ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు, చినకాకానిలో కొనసాగుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు, నాలుగు జంక్షన్‌ల అభివృద్ధి, లోటస్ ల్యాండ్ మార్క్, ఉండవల్లి సెంటర్, సాయిబాబా గుడి సర్కిల్, డాన్ బాస్కో వద్ద నాలుగు జంక్షన్‌ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. మంగళగిరి అధునాతన సిగ్నల్ వ్యవస్థ, చినకాకానిలో ఎస్సీ, హిందూ స్మశాన వాటికల అభివృద్ధి పనులు, తాడేపల్లిలో క్రిస్టియన్ స్మశానవాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. మంగళగిరిలో క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. నూతక్కిలో ఎస్సీ, ముస్లింల స్మశాన వాటిక అభివృద్ధి పనులు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం, ఇందిరా నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు, గుండిమెడలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం, సొంత నిధులతో తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మండలంలో కొనసాగుతున్న సంజీవని వైద్యసేవలు, సొంత నిధులతో కొనసాగుతున్న స్త్రీ శక్తి కార్యక్రమం, నియోజకవర్గం మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ, మిషన్‌ల పంపిణీ, లోకేష్ సొంత నిధులతో చిరు వ్యాపారులకు టిఫిన్, తోపుడు బండ్లు, బడ్డీ కొట్ల పంపిణీ, సొంత నిధులతో శ్రామికులకు ప్లాట్‌ఫామ్ రిక్షాలు, వెల్డింగ్ మెషిన్‌లు, ఇస్త్రీ బండ్ల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజల కు వైద్య సాయం, నియోజకవర్గంలో సొంత నిధులతో మంగళగిరి ప్రీమియర్ లీగ్, మంగళగిరి వాలీబాల్ లీగ్, కబడ్డీ టోర్నమెంట్ ల నిర్వహణ, ఈమనిలో రూ.72 లక్షల ప్రభుత్వ నిధులతో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవన నిర్మాణ పనులు, పీ4 ద్వారా పలు పెద కుటుంబాలకు చేయూత, ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనకు విశేష ప్రచారం, ఇప్పటికే 1383 ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ అమరిక, రానున్న రెండు నెలల్లో 1350 ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు శాఖ పరమైన అనుమతులు ఈ విధంగా ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం, అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం, ఆ ప్రణాళికను కార్య రూపంలోకి తీసుకురావడం, ఫలితాలను ప్రజల ముందుంచడం, ఈ విధానం ద్వారా మంగళగిరి నిజంగానే రాష్ట్రానికి ఒక అభివృద్ధి మోడల్‌గా నిలవనుంది. మాటల రాజకీయాల నుంచి చేతల రాజకీయాల వైపు, హామీల నుంచి ఫలితాల వైపు, సాధారణ నియోజకవర్గం నుంచి ఆదర్శ నియోజకవర్గం వైపు మంగళగిరి ప్రస్థానం కొనసాగుతోంది.

- నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

# గొడ్డలి పార్టీపై ఉపాధ్యాయుల దండయాత్ర

- మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారానికి నిరసన
- కర్నూలు కొండారెడ్డి బురుజు వేదికగా ర్యాలీ
- నియామకాలపై కుట్రలు చేయొద్దు..
- టీచర్లను రాజకీయ పావులుగా మార్చొద్దు
- పాఠాలు చెబుతాం.. అవసరమైతే గుణపాఠం చెబుతాం
- మా విజయం వెనక మా తల్లిదండ్రుల కష్టం ఉంది
- మమ్మల్ని అవమానాలకు గురిచేయాలని చూడొద్దు
- ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు
- అసత్య ప్రచారంపై భగ్గుమన్న ఉపాధ్యాయ లోకం
- ఆత్మగౌరవ ర్యాలీతో వేలాదిగా కదం తొక్కి
- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ గళం



కర్నూలు(చైతన్యరథం): మెగా డీఎస్సీ-2025 నియామకాలపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయులు నిర్వహించిన ఛలో కర్నూలు ఆత్మగౌరవర్యాలీకి వేలాదిగా ఉపాధ్యాయులు తరలివచ్చారు. గొడ్డలిపార్టీ తీరును ఎండగట్టారు. కడప,అనంతపురం,కర్నూలు జిల్లాల నుంచే కాకుండా వివిధ జిల్లాలో నుంచి వేలాదిగా తరలిరావడంతో ఆ ప్రాంతం కిక్కిరిసి పోయింది. పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్న ఉపాధ్యాయులు కొండారెడ్డి బురుజు వేదికగా ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. తమ నియామకాలపై వాస్తవాలు వివరించినా పదేపదే ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తూ ఉపాధ్యాయులు ప్లకార్డులు ప్రదర్శించారు. "ఉపాధ్యాయ నియామకాల పై కుట్రలు చేయొద్దు..టీచర్లను రాజకీయ పావులుగా మార్చొద్దు" అంటూ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో తమ కష్టం, ప్రతిభతో సాధించుకున్న ఉద్యోగాలను రాజకీయ వివాదాల్లోకి లాగొద్దని టీచర్లు స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారంతో తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## ఉపాధ్యాయులపై కుట్రలు చేయొద్దు

చారిత్రక కొండారెడ్డి బురుజు ఎక్కి తమ నియామకాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఉపాధ్యాయులు ఖండించారు. వాస్తవాలు వివరించినా పదేపదే వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో పావుగా టీచర్లను చేయొద్దంటూ వైసీపీకి హితవు పలికారు. మెగా డీఎస్సీ నియామకాలపై  కుట్రలు చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని నినదించారు. టీచర్లుగా పాఠాలు చెబుతాం.. కుట్రలు చేస్తే గుణపాఠం కూడా చెబుతామని హెచ్చరించారు. అదిగో ఇదిగో అంటూ ఐదేళ్లు నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌రెడ్డి మెగా డీఎస్సీపై కేసులు వేయించి అలిసిపోయారు. హారిజంటల్ రిజర్వేషన్ గురించి వైసీపీ నాయకులు గూగుల్‌లో తెలుసుకోవాలని డీఎస్సీపై ఆరోపణలు చేస్తోన్న నాయకులకు మేము సవాల్ విసురుతున్నాం.. దమ్ముంటే మెగా డీఎస్సీపై చర్చించడానికి సిద్ధమని విసిరారు. నీట్ పేపర్ లేకైందని సుప్రీంకోర్టు చెప్పింది.. ఇక్కడ డీఎస్సీ పేపర్ లేకైందని ఏ కోర్టు చెప్పింది ఐఏఎస్ అధికారులు నుంచి ప్రభుత్వ ఉద్యోగులు వరకు డీఎస్సీపై సందేహాలు నివృతం చేస్తున్నారు. మా విజయం వెనక మా తల్లిదండ్రుల కష్టం ఉంది. మమ్మల్ని అవమానాలకు గురి చేస్తే సహించేది లేదు. మేము ప్రభుత్వ ఉద్యోగులం మాత్రమే.. మాపై నిందలు వేసి మీరు భంగపాటుకు గురికావద్దని హెచ్చరించారు.





మహిళా ఎస్ఐపై దాడి కేసులో..

# వైసీపీ నేత చింతాడ అరెస్ట్



శ్రీకాకుళం(చైతన్యరథం): మహిళా ఎస్ఐపై దాడి కేసులో శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. చిలకపాలెంవద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఎస్ఐపై దాడి కేసులో అతను ఏ-1గా ఉన్నారు. 10 రోజులుగా పోలీసుల కళ్లుగప్పి రవి తిరుగుతున్నాడు. గత నెల 30వ తేదీన మాజీ మంత్రి అప్పలరాజు ములాఖత్ కోసం వైసీపీ అధినేత జగన్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లాకు వచ్చారు. ఈసందర్భంగా భారీగా కార్యకర్తలతో జగన్‌కు స్వాగతం పాలకటానికి చింతాడ రవి వచ్చాడు. కొట్టారోడ్డు వద్ద బందోబస్తులో ఉన్న మహిళా ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించటంతోపాటు అసభ్యంగా రవి, అతని అనుచరులు వ్యవహరించారు. ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే చింతాడ రవితోపాటు 28 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటినుంచి అతను పరారీలో ఉన్నాడు. రవి కోసం విస్తృతంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాలించారు. శనివారం సాయంత్రం 7 గంటల సమయంలో ఎచ్చెర్ల మండలం చిలక పాలెం వద్ద నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పాముకాటుకు 108లోనే చికిత్స

## అందుబాటులో యాంటీ స్నేక్ వీనం



అమరావతి(చైతన్యరథం): అత్యవసర చికిత్సలో భాగంగా పాముకాటు బాధితుల ప్రాణాలను కాపాడేందుకు యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా 108 అంబులెన్స్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో వర్షకాలం, వ్యవసాయ పనుల సమయంలోనూ పాముకాటు ఘటనలు తరచుగా జరుగుతుంటాయి. బాధితులను సమయానికి ఆస్పత్రికి చేర్చడంలో జరిగే జాప్యంతో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. అత్యవసర వైద్య సేవలందిస్తున్న ఈఎంటీల ద్వారానే నేరుగా పాముకాటు విరుగుడు మందును అందజేసేలా సరికొత్త విధానానికి ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాముకాటు బాధితులకు తక్షణ వైద్యసాయం అందించి వారి ప్రాణాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడిం చారు. కేవలం నిపుణులైన వైద్యుల సూచనల మేరకే ఈఎంటీ సిబ్బంది ఈ ఏఎస్‌వీ ఇంజక్షన్‌ను బాధితులకు అందించేలా ప్రత్యే క చర్యలు చేపట్టారు. బాధితులకు ఏకైక రక్షణగా నిలిచే యాంటీ స్నేక్ వీనం ఇంజక్షన్‌ను ఇకపై అత్యవసర వాహనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతారు. వైద్యుల సలహా లు, సూచనలను పాటిస్తూ ఈఎంటీలు తక్షణమే స్పందించి ఈ ఇంజక్షన్‌ను ఇవ్వడం ద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడ వచ్చు. ఆస్పత్రికి చేరేలోపు విషం ఒంట్లో వ్యాపించకుండా సకా లంలో నివారించవచ్చు. పాముకాటు నుంచి గోల్డెన్ అవర్‌లోనే చికిత్స అందడం వల్ల పాము కాటు నుంచి కాపాడవచ్చు.

# ప్రవాసాంధ్రుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యత

- మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్ ప్రత్యేక ప్రతినిధి రావి రాధాకృష్ణ ఉద్ఘాటన
- కువైట్‌లో ఘనంగా ఏపీఎన్ఆర్‌టీఎస్ అభినందన సభ
- ప్రత్యేక ప్రతినిధి రాధాకృష్ణకు అభినందనలు, ప్రవాసాంధ్రుల సంక్షేమంపై కీలక చర్చలు




కువైట్ (చైతన్యరథం): ప్రవాసాంధ్రుల సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యత అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిడిల్ ఈస్ట్ అండ్ ఫార్ ఈస్ట్ ప్రత్యేక ప్రతినిధి రావి రాధాకృష్ణ అన్నారు. మిడిల్ ఈస్ట్ అండ్ ఫార్ ఈస్ట్ ప్రత్యేక ప్రతినిధిగా రావి రాధాకృష్ణ నియమితులైన సందర్భంగా, ఏపీఎన్ఆర్‌టీఎస్, ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ – కువైట్ సంయుక్త ఆధ్వర్యంలో కువైట్‌లోని ద్వాహీ ప్యాలెస్‌లో ఘనంగా అభినందన సభ, విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ కోఆర్డినేటర్లు, నూతనంగా నియమితులైన రీజినల్ కోఆర్డినేటర్లు, ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు సంఘాల ప్రతినిధులు, మహిళా, యువ నాయకులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, ప్రవాస తెలుగు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశం ప్రారంభంలో నూతనంగా నియమితులైన ఏపీఎన్ఆర్‌టీఎస్ కోఆర్డినేటర్లతో సీనియర్ నాయకులు దరూరి బలరామ నాయుడు ప్రతిజ్ఞ చేయించారు. ప్రవాసాంధ్రుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని సేవాభావం, క్రమశిక్షణ, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

కోడూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ బీసీ విభాగ అధ్యక్షుడు స్వర్గీయ గుండాల యాదవ్ ఇటీవల పరమపదించిన సందర్భంగా సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘన నివాళులర్పించింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

### రావి రాధాకృష్ణకు ఘన స్వాగతం

అధికారిక కార్యక్రమాల కారణంగా ప్రత్యక్షంగా హాజరుకాలేక జూమ్ ద్వారా వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న రావి రాధాకృష్ణకి సభికులు ఘన స్వాగతం పలికారు. ఆయన సమావేశంలో చేరగానే సభికులు లేచి నిలబడి స్టాండింగ్ ఓవేషన్ ద్వారా తమ గౌరవం, అభిమానాన్ని తెలియజేశారు. గల్ఫ్ దేశాల్లో ఎన్నో సంవత్సరాలుగా ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తుచేశారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ, సమస్య వచ్చినప్పుడు వెంటనే స్పందించే సేవా నాయకుడిగా ఆయనను కొనియాడారు.

అభినందనలకు స్పందించిన రావి రాధాకృష్ణ మాట్లాడుతూ తనకు లభించిన గౌరవాన్ని వ్యక్తిగత గౌరవంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల ప్రేమగా భావిస్తున్నానని తెలిపారు. ప్రవాసాంధ్రుల సంక్షేమమే నా మొదటి ప్రాధాన్యత" అని స్పష్టం చేస్తూ, "మీ సమస్యలు ఏమిటి? ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవలను ఇంకా ఎలా మెరుగుపరచాలి?" అంటూ నాయకులు, కోఆర్డినేటర్ల నుంచి సూచనలు కోరారు. సమావేశంలో వచ్చిన



ప్రతి సూచనను లిఖితపూర్వకంగా పంపించాలని కోరారు.

### భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చ

అభినందనల అనంతరం సమావేశం ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవల విస్తరణ, ప్రవాసాంధ్రుల సంక్షేమం, డిజిటల్ సభ్యత్వం, అత్యవసర సహాయం, స్కిల్ డెవలప్‌మెంట్, మహిళల భద్రత, తెలుగు సంఘాలతో సమన్వయం, యువత భాగస్వామ్యం, గల్ఫ్ దేశాల్లో సేవల విస్తరణ, తదితర అంశాలపై నిర్మాణాత్మక చర్చ జరిగింది.

ఏపీఎన్ఆర్‌టీఎస్ డైరెక్టర్ అక్కిలి నాగేంద్రబాబు మాట్లాడుతూ, ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి ఏపీఎన్ఆర్‌టీఎస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మహిళల గౌరవం, సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ములకలసుబ్బారాయుడు మాట్లాడుతూ సమష్టి కృషి, పరస్పర సమన్వయంతోనే ఏపీఎన్ఆర్‌టీఎస్ మరింత బలోపేతం అవుతుందని పేర్కొంటూ, అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

దరూరి బలరామ నాయుడు మాట్లాడుతూ బీమా, అత్యవసర సహాయం, చట్టపరమైన సేవలు, దేవస్థాన దర్శన సమన్వయం వంటి ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అన్ని వర్గాల ప్రవాసాంధ్రులకు సేవలు అందేలా ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవలను విస్తరించాలని ప్రతిపాదించారు.

ఓలేటి దివాకర్ నాయుడు మాట్లాడుతూ రావి రాధాకృష్ణకి లభించిన బాధ్యత ఆయన దీర్ఘకాల సేవలకు దక్కిన సముచిత గుర్తింపని పేర్కొన్నారు. డిజిటల్ సభ్యత్వం, సభ్యుడు– లోకల్ కోఆర్డినేటర్ అనుసంధానం, వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థతో పాటు ప్రతి సమావేశం స్పష్టమైన కార్యాచరణతో ముగియాలని ప్రతిపాదించారు.

రాచూరి మోహన్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు,



ముఖ్యంగా బీసీ నాయకత్వానికి పార్టీ సముచిత ప్రాధాన్యత ఇస్తోందనేందుకు తన నియామకమే నిదర్శనం అని పేర్కొన్నారు. కార్యకర్తలకు గుర్తింపు కల్పిస్తూ, సమష్టి నాయకత్వంతో పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారు.

ముస్తాక్ ఖాన్ మాట్లాడుతూ మైనారిటీలకు బాధ్యతలు, సమాన అవకాశాలు కల్పించడం సమగ్ర నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ప్రవాసాంధ్రుడికి సేవ చేయడమే లక్ష్యమని తెలిపారు.

జనసేన కువైట్ అధ్యక్షుడు యర్రంశెట్టి హరిరాయల్ మాట్లాడుతూ రావి రాధాకృష్ణ సేవలను అభినందిస్తూ, ప్రవాసాంధ్రుల సంక్షేమ కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

నారాయణమ్మ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఏపీఎన్ఆర్‌టీఎస్ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచి ప్రవాసాంధ్రుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

తెలుగు కళా సమితి మాజీ అధ్యక్షుడు కృష్ణంరాజు మాట్లాడుతూ, తెలుగు సంఘాలు–ఏపీఎన్ఆర్‌టీఎస్ సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ సేవలను ప్రవాసులకు మరింత సమర్థవంతంగా చేరవేయవచ్చని పేర్కొన్నారు.

టీకేఎస్ కువైట్ జనరల్ సెక్రటరీ గన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఎదురైన సమస్య సమయంలో రావి రాధాకృష్ణ అందించిన సహాయాన్ని గుర్తుచేస్తూ, సాధారణ ప్రవాసాంధ్రుడి సమస్యకు కూడా స్పందించడమే ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఏపీఎన్ఆర్‌టీఎస్ కోఆర్డినేటర్ రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రవాసాంధ్రులకు అందుబాటులో ఉన్న దేవస్థాన దర్శన సేవలు, ముందస్తు ఆన్‌లైన్ బుకింగ్ విధానాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏపీఎన్ఆర్‌టీఎస్ కోఆర్డినేటర్ గన్నం హరీష్ మాట్లాడుతూ సంస్థ ద్వారా అందుబాటులో ఉన్న ఐటీ, డిజిటల్ సేవలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, ప్రవాసాంధ్రులు ఏపీఎన్ఆర్‌టీఎస్ సభ్యత్వం ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

ఏపీఎన్ఆర్‌టీఎస్ కోఆర్డినేటర్, జనసేన నాయకులు మల్లిశెట్టి మల్లికార్జున్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఎమర్జెన్సీ సపోర్ట్ సేవలు, భారత రాయబార కార్యాలయంతో అవసరమైన సమన్వయంపై అవగాహన కల్పించారు.

ప్రముఖ ఉర్దూ కవి మాట్లాడుతూ తన ప్రత్యేక కవిత్వ శైలిలో రావి రాధాకృష్ణ సేవా తత్పరతను ప్రశంసిస్తూ, పార్టీ, కుల, మత భేదాలకు అతీతంగా సేవ చేస్తున్న నాయకుడిగా కొనియాడారు. కష్టపడి పనిచేసిన నాయకులను గుర్తించి బాధ్యతలు కల్పించడాన్ని అభినందించారు.

### యువత, మహిళల భాగస్వామ్యం

ఈ సందర్భంగా యువతను ప్రజాసేవలో మరింత చురుకుగా భాగస్వాములను చేయాలని ఏపీఎన్ఆర్‌టీఎస్ కోఆర్డినేటర్ సత్య సాయిబాబా పిలుపునిచ్చారు. కాకినాడ, రాజోలు, పల్నాడు ప్రాంతాలకు చెందిన పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరగా, నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.

మహిళా విభాగం ఆధ్వర్యంలో కూడా నూతన సభ్యుల చేరిక జరిగింది. మహిళలు రాజకీయ, సామాజిక, సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని నాయకులు ఆకాంక్షించారు.

### పలువురు ప్రముఖులు..

ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంకటేశ్వర్లు (బాబు), రాము కొర్రపాటి, సత్య సాయిబాబా, దొడుపల్లి సుబ్బరాజు, నాగేష్ నాయుడు, గున్నం హరీష్, ములకాల రవి, మాబు భాష, సికిందర్, తదితర ఏపీఎన్ఆర్‌టీఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

అలాగే సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్ యాదవ్, నేతిపిచోళ్ల రవి శేఖర్, వెంకటేష్ కేతినేని, వెంకట సుబ్బయ్య, ప్రభాకర్, గౌహర్ అలీ, చప్పిడి బాబు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా నాయకురాలు దేవి, విజయ, సరోజ, శశి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశం ముగింపులో ప్రవాసాంధ్రుల సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యత" అని రావి రాధాకృష్ణ పునరుద్ఘాటించారు. సమావేశంలో వచ్చిన సూచనలు, అమలు చేయగల ప్రతిపాదనలను సంబంధిత స్థాయిలో పరిశీలించి ప్రభుత్వం, పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశం కేవలం అభినందన సభగా కాకుండా, ప్రవాసాంధ్రుల సంక్షేమం, ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవల విస్తరణ, డిజిటల్ అనుసంధానం, అత్యవసర సేవలు, యువత–మహిళల భాగస్వామ్యం, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన దిశను చూపిన నిర్మాణాత్మక సమావేశంగా నిలిచింది.



2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

ప్రజా సంక్షేమం అంటే కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, విద్య, ఉపాధి, సామాజిక భద్రత, ఆర్థిక స్వావలంబన, మతపరమైన హక్కుల పరిరక్షణ, సమాన అవకాశాల కల్పన కూడా అంతే ముఖ్యమనే భావనతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వారిని కంటికి రెప్పలా చూసుకుంటోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో 'స్వర్ణాంధ్రప్రదేశ్-2047' లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. విద్య నుంచి ఉపాధి వరకు, హజ్ యాత్ర నుంచి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ వరకు, నైపుణ్యాభివృద్ధి నుంచి డిజిటల్ సాధికారత వరకు ప్రతి రంగంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు మైనారిటీ వర్గాల్లో కొత్త ఆశలు నింపుతున్నాయి.

# కంటికి రెప్పలా మైనారిటీలకు అండగా

- 'స్వర్ణాంధ్రప్రదేశ్-2047' దిశగా మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
- రూ.16,147 కోట్ల భారీ బడ్జెట్‌తో విద్య, ఉపాధి, డిజిటల్ సాధికారత
- వక్ఫ్ ఆస్తుల రక్షణకు కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

### భారీ బడ్జెట్... సంక్షేమానికి పెద్దపీట

మైనారిటీల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో 2024-25 నుంచి 2026-27 వరకు మొత్తం రూ.16,147.23 కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఇందులో గత రెండేళ్లలోనే రూ.9,759.70 కోట్ల వ్యయం చేయడం ద్వారా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. అంతేకాదు మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకే నేరుగా రూ.4,850.91 కోట్లు ఖర్చు చేయడం ద్వారా పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా లబ్ధిదారుల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయనే విషయాన్ని స్పష్టం చేసింది.

### ప్రతి కుటుంబానికీ భరోసా... ప్రతి ఇంటికీ సంక్షేమం

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు మైనారిటీ కుటుంబాలకు పెద్ద ఎత్తున చేరాయి. 'ఎన్టీఆర్ భరోసా' పథకం ద్వారా 3.38 లక్షల మందికి రూ.3,668.74 కోట్లు అందాయి. 'తల్లికి వందనం' ద్వారా 92,105 కుటుంబాలకు రూ.138 కోట్లు అందగా, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల ద్వారా 67,852 మంది విద్యార్థులకు రూ.165 కోట్ల సహాయం లభించింది. దీపం-2 పథకం కింద 12.66లక్షల కుటుంబాలకు రూ.221.36 కోట్ల ప్రయోజనం చేకూరింది. అదనంగా ఆటో డ్రైవర్ సంక్షేమం, మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్, ఇమామ్‌లు, మౌజన్లు, పాస్టర్ల గౌరవ వేతనాలు, రంజాన్ ప్రత్యేక కార్యక్రమాలు, హజ్ సేవలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా మైనారిటీ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది.

### యువతకు నాణ్యమైన అవకాశాలు

విద్యే సామాజిక మార్పునకు బలమైన ఆయుధమనే విశ్వాసంతో ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తోంది. "తాలిమ్-ఎ-హునర్" పథకం ద్వారా 250 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.6కోట్ల వ్యయంతో కార్పొరేట్ రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్య అందిస్తోంది. పోటీ పరీక్షల్లో మైనారిటీ యువత వెనుకబడకూడదనే ఉద్దేశంతో 4,300 మందికి టెట్, 1,780 మందికి డీఎస్సీ-2025 ఉచిత కోచింగ్ అందించగా వారిలో 435 మంది కాల్ లెటర్లు పొందడం విశేషం. మరోవైపు 350 మంది విద్యార్థులకు నీట్, ఎంసెట్ కోచింగ్, 7,000 మంది ఉర్దూ మీడియం ఎస్‌ఎస్‌సీ విద్యార్థులకు ఉచిత వర్క్‌బుక్‌లు అందించడం ద్వారా ప్రభుత్వం విద్యాపరంగా బలమైన పునాది వేస్తోంది.


### డిజిటల్ విద్యకు కొత్త ఊపు

సాంకేతికతను వినియోగించి నాణ్యమైన శిక్షణ అందించేందుకు CEDM Online Studio, CEDM Appలను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో ఉన్న విద్యార్థైనా నాణ్యమైన కోచింగ్‌ను పొందే అవకాశం ఏర్పడింది. ఇదే సమయంలో CEDM ద్వారా 10,543 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచారు. విద్యను ఉద్యోగాలతో అనుసంధానం చేయాలనే ప్రభుత్వ ఆలోచనకు ఇవి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

### వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చారిత్రాత్మక చర్యలు

దశాబ్దాలుగా వివాదాల్లో చిక్కుకున్న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 1,500 వక్ఫ్ సంస్థల సర్వేను పూర్తి చేయడంతో పాటు ఆక్రమణలో ఉన్న 88 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. తొలిసారిగా 616.65 ఎకరాల వక్ఫ్ భూమికి తహసీల్దార్ల ఆధ్వర్యంలో లీజు వేలం నిర్వహించడం పారదర్శకతకు నిదర్శనం. అదే విధంగా 5,028 వక్ఫ్ సంస్థల వివరాలను కేంద్ర పోర్టల్‌లో నమోదు చేసి డిజిటల్ రికార్డులను రూపొందించారు. వక్ఫ్ సంస్థల మరమ్మతులు, అభివృద్ధికి రూ.5.74 కోట్లు విడుదల చేయడం ద్వారా మతపరమైన ఆస్తుల సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చాటిచెప్పింది.








### హజ్ యాత్రికులకు ఆదర్శవంతమైన సేవలు

హజ్ యాత్రను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు విశేషంగా నిలిచాయి. హజ్-2025లో 1,630 మంది, హజ్-2026లో 1,990 మంది యాత్రికులు విజయవంతంగా యాత్ర పూర్తిచేసేలా అన్ని ఏర్పాట్లు చేసింది. విజయవాడ ఎంబార్కేషన్‌ను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందించడమే కాకుండా లగేజీ ఆలస్యమైన 177 మంది యాత్రికులకు రూ.24.40 లక్షల పరిహారం ఇప్పించడం ద్వారా యాత్రికుల పట్ల ప్రభుత్వ బాధ్యతాయుత వైఖరి స్పష్టమైంది.

### పీఎంజేవీకే, పీఎం-వికాస్‌లతో మౌలిక వసతులు

మైనారిటీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పీఎంజేవీకే కింద రూ.231 కోట్ల పనులు చేపట్టారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాలలు, మహిళా విద్యా సంస్థల అభివృద్ధికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. మరోవైపు పీఎం-వికాస్ పథకం ద్వారా రూ.10.60 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు. రానున్న కాలంలో రూ.1,000 కోట్ల అభివృద్ధి పనులతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నారు.

### సంస్థాగత బలోపేతంతో పారదర్శకత

వక్ఫ్ బోర్డు, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమించడం ద్వారా సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేశారు. ప్రభుత్వ ఖాజీల నియామకం, ఈద్గా స్థలాల కేటాయింపు, పాస్టర్ల మ్యారేజ్ లైసెన్స్ చెల్లుబాటు గడువును 3 నుంచి 10 సంవత్సరాలకు పెంచడం వంటి నిర్ణయాలు వివిధ మతాలకు ప్రభుత్వం సమాన గౌరవం ఇస్తోందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

### ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం

ఉర్దూ భాషా పరిరక్షణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు కూడా ప్రశంసనీయంగా ఉన్నాయి. "ఆవో ఉర్దూ సీఖేన్" సమ్మర్ క్యాంపులు, "సురూర్-ఎ-ఉర్దూ" సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 36 కంప్యూటర్ శిక్షణా కేంద్రాల ద్వారా 8,080 మందికి శిక్షణ ఇచ్చారు. డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు 216 కంప్యూటర్ల కొనుగోలుకు రూ.2.75 కోట్లు వెచ్చించడం ద్వారా భాషతో పాటు సాంకేతిక పరిజ్ఞానానికీ సమాన ప్రాధాన్యత ఇచ్చారు.



### భవిష్యత్తు లక్ష్యాలు... మరింత సాధికారత వైపు

2026-27లో మైనారిటీల సాధికారతను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పీఎంజేవీకే కింద రూ.1,000 కోట్ల అభివృద్ధి పనులు, రూ.205 కోట్లతో సుమారు 30వేల మందికి నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కార్యక్రమాలు, పీఎం-వికాస్ ద్వారా మరిన్ని అవకాశాలు కల్పించనుంది. విద్య, డిజిటల్ నైపుణ్యాలు, ఉపాధి, మౌలిక వసతులు, సామాజిక భద్రత అన్నింటినీ సమన్వయం చేస్తూ మైనారిటీలను అభివృద్ధి భాగస్వాములుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

**శశికుమార్**
**తెలుగుదేశం సైనికుడు**





## మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి వెల్లడి

వేమగిరి (చైతన్యరథం): మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. కడియం మండలం వేమగిరి గ్రామంలో వేమగిరి గట్టు. జిపి ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు 65 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే సిసి రోడ్డు డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు. దేవి జనార్దన్ నగర్ నందు జిపి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 1 కోటి రూపాయలతో నిర్మించే సిసి, డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు. జక్కంపూడి నగర్‌లో జీపీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మించుట, అలాగే వేమగిరి తోటలో జి.పి, ఎంజిఎన్ఆర్జిఎస్, రూడా నిధులు 1.80 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, ప్రధాన డ్రైనేజీ నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి రెండేళ్ల కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల నుండి అభిప్రాయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అంగన్వాడి సెంటర్ ను సందర్శించి పిల్లలకు అందించే పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో వాడవాడల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, మండల జనసేన అధ్యక్షులు ముద్రగడ జమ్మి, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి మజ్జి పద్మావతి, రాష్ట్ర రైతు నాయకులు అన్నందేవుల చంటి, ఏఎంసి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి నాగేశ్వరరావు, చెల్లుబోయిన శ్రీనివాస్, వాసంశెట్టి నాగబాబు, పితాని శివరామకృష్ణ, సురపరెడ్డి జానకి రామయ్య, జంగా వినోద్, అల్లంపల్లి ప్రసాద్, కొప్పిశెట్టి రాజేష్, గుత్తుల హరిప్రసాద్, గట్టి నరసయ్య, గట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పాతంశెట్టి రాంజీ, వాసంశెట్టి బాలాజీ, గుత్తుల శేషగిరి, గుత్తుల కృష్ణ, యనమదాల రాజు, జోగి గోవిందు, దంగేటి శ్రావణ్, అప్పారి అన్నవరం, కాంద్రేగుల సత్తిబాబు, జల్లి కృపారావు, కనికెళ్ల బుల్లయ్య, భైరవరపు మణికంఠ, బిక్కిన వెంకటేష్, ఈతకోట రాజ్ కుమార్, పునుగు రవి, ముమ్మిడివరపు మహాలక్ష్మి, బొల్లాడి జాన్, సిహెచ్ దాసు, ప్రసాదరావు, ముత్యాలరావు, ఈదుపుగంటి హరిప్రసాద్, దేంగేటి రాంప్రసాద్, దాక్షరపు వాసు, రాయపాటి శేఖర్, కింతాడ బంగారు రాజు, పితాని నారాయణ, చప్పిడి చైతన్య, గుత్తుల పురుషోత్తం, మామిడిశెట్టి రమేష్, కొర్లపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## నా గెలుపులో కీలక పాత్ర పశ్చిమ టీడీపీ శ్రేణులదే

### పశ్చిమ టీడీపీ ఇన్చార్జిగా బుద్దా వెంకన్న బాధ్యతల స్వీకారోత్సవంలో ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్దా వెంకన్న ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎంపీ చిన్ని పాల్గొన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, చైర్మన్లు పట్టాభి, రఘురామరాజు, ఎమ్ ఎస్ బేగ్, నాగుల్ మీరా, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ టిడిపి యువ నాయకులు బొండా సిద్ధార్థ పశ్చిమ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు ఈశ్వర్ ఎన్టీఆర్ జిల్లా(కొత్తూరు తాడేపల్లి) పశ్చిమ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నియోజకవర్గ కార్యకర్తలందరి మధ్యన శనివారం ఘనంగా బాధ్యతలు తీసుకున్నారు ఎన్టీఆర్ జిల్లా కొత్తూరు తాడేపల్లి లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్ని ముఖ్య అతిథిగా హాజరై బుద్దా వెంకన్నను అభినందించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులంతా హాజరయ్యారు కార్యకర్తలు నాయకులందరి మధ్యన బుద్దా వెంకన్న పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ముందుగా తనకు సోదర సమానుడైన బుద్దా వెంకన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా వెంకన్న బాధ్యతలు తీసుకోవడం మంచి పరిణామం అని చిన్ని అన్నారు తనకు రాజకీయంగా తొలి అడుగు పడింది కూడా వెంకన్న తోనే అని తన చేయి పట్టుకుని నడిపించి జనాలకుబుద్దా చేరువ చేసారని అన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించడం వెనుక పశ్చిమ నియోజకవర్గం ప్రజలు ఉన్నారు అని గుర్తుచేశారు. ఏడు నియోజకవర్గాల్లో పశ్చిమ నియోజకవర్గం లోనే టిడిపి కార్యకర్తలు ఎక్కువుగా ఉన్నారు అని తెలిపారు. పదవులు రాకున్నా పార్టీ కోసం కమిట్ మెంట్ తో పని కేవలం పశ్చిమ పసుపు సైనికులేనని అన్నారు. ఎన్నికల సమయంలోమంచి మెజారిటీ వచ్చింది కూడా పశ్చిమ నియోజకవర్గంలోనేనని అన్నారు. కూటమి పార్టీ లతోకలిసి స్థానిక సంస్థ ల ఎన్నికలలో విజయం సాధించాలి అని ఎంపీ చిన్ని అన్నారు. ఇంటింటికీ టిడిపి లో ఐదో స్థానంలో ఉన్న పశ్చిమ నియోజకవర్గం ఒకటో స్థానంలోకి రావాలి అని ఆకాంక్షించారు. చాలాకాలం ఇన్చార్జి లేకపోయినా ఒకే తాటి మీద అందరూ కలిసి పార్టీ కోసం పని చేసిన ఘనత పశ్చిమ నియోజకవర్గం పసుపు సైనికులదే అని బుద్దా వెంకన్న వంటి ప్రజల మనిషి కి మరిన్ని పదవులు దక్కాలి అని అన్నారు రాబోయే స్థానిక సంస్థల్లో పశ్చిమ నియోజకవర్గం లోని అన్ని స్థానాలు విజయమే లక్ష్యం గా పని చేయాలి అని ఆకాంక్షించారు ఆదరించిన వారిలో జలీల్ ఖాన్ ఒకరని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు






## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం : జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం): కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు8: జగ్గంపేట నియోజకవర్గంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఉద్దేశించిన "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీసులో నిర్వహించారు. ప్రజా దర్బార్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందించారు. ముఖ్యంగా పెన్షన్ల మంజూరు, ఇళ్ల స్థలాల కేటాయింపు, హౌసింగ్ లోన్లు, డ్రైనేజ్, తాగునీటి సమస్యలు, రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. రామవరం అంబేద్కర్ కాలనీ వద్ద చేపడుతున్న మెయిన్ రోడ్ నిర్మాణ పనుల్లో డ్రైన్ సౌకర్యం లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దళిత మహిళలు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జ్యోతుల నెహ్రూ వెంటనే సంబంధిత అధికారులతో టెలిఫోన్‌లో మాట్లాడి రోడ్డు పనులతో పాటు డ్రైన్ నిర్మాణాన్ని కూడా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అక్కడికక్కడే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించారు. ఇతర సమస్యలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి వివరాలు తీసుకుని, నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని సూచించారు. ప్రతి సమస్యను వ్యక్తిగతంగా పర్యవేక్షించి ప్రజలకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండడమే తన ప్రధాన లక్ష్యమని, ఎవరైనా సమస్యతో వస్తే నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగుచేయాలి

### రైతులకు సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ

బాపులపాడు (చైతన్యరథం): ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటి వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగుచేయాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఈరోజు ఉదయం "రైతన్న-మీకోసం" కార్యక్రమంలో భాగంగా ఎల్ నినో ప్రభావంపై నివారణ, కార్యాచరణ ప్రణాళికలు పేరుతో రాష్ట్ర వ్యవసాయ శాఖ విడుదల చేసిన కరపత్రాలను గ్రామంలో ప్రతి రైతు ఇంటికి తిరిగి సాగునీటి సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు అందజేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా సంభవిస్తున్న పర్యావరణ మార్పులు, వాటి ప్రభావం వలన వ్యవసాయ మరియు ఉద్యాన పంటల దిగుబడులు తగ్గటం, పశువులకు నీరు, మేత కొరత ఏర్పడటం, వ్యాధులు ప్రబలటం వంటి దుష్పరిణామాలు ఏర్పడనున్నాయని ఈ నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వర్షాభావ పరిస్థితులను, నీటి ఎద్దడిని తట్టుకునే ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని పంటను కాపాడుకునేందుకు మల్చింగ్ ద్వారా తేమ సంరక్షణ చర్యలు, విత్తన గుతికలు, ప్రతికూల వాతావరణ మార్పులకు అనుగుణంగా అంతర పంటల సాగు చేసుకోవాలని, పామాయిల్లో డ్రిప్ స్ప్రింక్లర్ వంటి నీటి పొదుపు పద్ధతులను పాటించాలని, ప్రతి గ్రామములోను రైతులు పంటకుంటలను చెక్ డ్యామ్ ద్వారా వర్షపునీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచుకోవాలని, పంటల సాగులో వ్యవసాయ, వాతావరణ శాఖల సూచనలను పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఎ.లక్ష్మి, వి.హెచ్.ఎ.వి. లలితకుమారి, పి.ఎ.సి. ఎస్. కార్యదర్శి కె. వరలక్ష్మి రైతు ప్రముఖులు తుమ్మల దశరథరామయ్య, కసుకుర్తి అర్జునరావు, కాట్రు పాపారావు, కొలుసు గంగాజలం, పుసులూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కలిదిండి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



కలిదిండి (చైతన్యరథం): ఈనెల 10వ తారీఖున కలిదిండి మండలం, కలిదిండిలో జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ, కలిదిండి మార్కెట్ యార్డ్, హెలిపాడ్, మీటింగ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. కార్యక్రమం విజయవంతం చేయడం పై స్థానిక నాయకులతో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి సమావేశం నిర్వహించారు. సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , కో కన్వీనర్ కొడాలి వినోద్, నియోజకవర్గ అబ్జర్వర్ గంట త్రిమూర్తులు, ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురెళ్ళ ఏడుకొండలు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు

# గొడ్డలి పార్టీ హైడ్రామా

## ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): చేతకానమ్మకే చేష్టలు ఎక్కువ అన్నట్లుగా ఉంది వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి తీరు... ఐదేళ్లు పాటు డీఎస్సీ, జాబ్ కాల్యెండర్ల పేరుతో నిరుద్యోగులను నిండా ముంచిన వైసీపీ ప్రభుత్వం... తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడం కోసమే కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీపై నానా యాగీ చేస్తూ వీధి పోరాటలు చేయడం విడ్డూరంగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న వీధి బాగోతాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్న వైసీపీ నాయకులు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏనాడు నిరుద్యోగులను పట్టించుకోని జగన్... నేడు ముసలి కన్నీరు కార్చుతూ నిరసన ర్యాలీలు చేపట్టడం సిగ్గుచేటున్నారు. లేని సమస్యను సృష్టించి ఆర్టిఫిషియల్ ఉద్యమం పేరుతో నాటకాలు ఆడుతున్న వైసీపీ బ్యాచ్‌ను ప్రజలు ఛీ కొట్టినా తమ తీరు మార్చుకోకపోవడం దారుణమన్నారు. డీఎస్సీపై వైసీపీ ఎమ్మెల్సీ కోర్టుకు వెళ్తే న్యాయస్థానం తీవ్రంగా మొట్టికాయలు వేసిందని, వైసీపీ నాయకులు తాజాగా నిర్వహిస్తున్న నిరసనలలో నిరుద్యోగులు లేరని... రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్, పిక్ పాకెటర్లతో మద్యం, డబ్బు పంచి ర్యాలీలు తీసుకొచ్చారని అన్నారు. నిరసనల పేరుతో కళాశాలల వద్ద విద్యార్థులను బెదిరించడం దుర్మార్గమని, గత ఐదేళ్ల పాలనలో జాబ్ క్యాలెండర్ పేరుతో సాక్షి క్యాలెండర్ పంచిన జగన్‌కు డీఎస్సీ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. రేయింబవళ్లు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన 16 వేల మంది ఉపాధ్యాయుల శ్రమను, నిబద్ధతను దొంగ ఉపాధ్యాయులంటూ అవమానిస్తున్న వైసీపీ నైజంపై ఆ ఉపాధ్యాయులంతా తిరగబడాలని మోహనకృష్ణ పిలుపునిచ్చారు. గ్రామ సచివాలయ ఉద్యోగాలు అమ్ముకున్న వైసీపీకి స్పోర్ట్స్ కోటా మెరిట్ లిస్టుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మళ్లీ టెట్ నోటిఫికేషన్ ఇచ్చిందని, పోలీస్, గ్రూప్–1 తో పాటు మరో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా రాబోతోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగ ఉపాధి కల్పనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళు_ందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్న శుభతరుణంలో వైసీపీ సృష్టిస్తున్న ఈ ఫేక్ ఉద్యమాలను, కుట్రలను నిరుద్యోగులు, యువత తిప్పికొట్టాలని ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ పిలుపునిచ్చారు.

# విజయ డెయిరీ గురించి మాట్లాడే అర్హత పేర్ని నానికి లేదు

## రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి



మచిలీపట్నం (చైతన్యరథం): విజయ డెయిరీ ఛైర్మన్ ఎన్నికపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి ఖండించారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ గురుమూర్తి.. పేర్ని నానిపై మండిపడ్డారు. మా పార్టీ అంతర్గత వ్యవహారాల గురించి మాట్లాడటానికి పేర్ని నాని ఎవరని ప్రశ్నించారు. చలసాని ఆంజనేయులు ఏడు సంవత్సరాలు ఛైర్మన్‌గా సమర్థవంతంగా పనిచేశారని, మరో వ్యక్తికి అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో చలసాని ఆంజనేయులు స్వచ్ఛందంగా ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారని తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూస్తూ పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలు సరికావని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పాల డైరీలను నిర్వీర్యం చేసింది మీరు కాదా? అని పేర్ని నానిని గురుమూర్తి ప్రశ్నించారు. పక్క రాష్ట్రానికి చెందిన అమూల్ డైరీని ఇక్కడకు తీసుకొచ్చి రైతులతో బలవంతపు పాల సేకరణ చేసింది మీ హయాంలో జరగలేదని చెప్పగలరా అని నిలదీశారు. లక్ష లీటర్ల పాల సామర్థ్యం గల ఒంగోలు డైరీని మీ హయాంలో సర్వనాశనం చేశారని, ఇప్పుడు విజయ డెయిరీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హెరిటేజ్‌కు లాభాలు తెచ్చేందుకే విజయ డెయిరీని నాశనం చేస్తున్నారని మాట్లాడటానికి పేర్ని నానికి సిగ్గు ఉండాలని గురుమూర్తి ఘాటుగా వ్యాఖ్యానించారు. విజయ డెయిరీ విషయంలో పార్టీ, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని సూచించారు. విజయ డెయిరీని మరింత బలోపేతం చేసి రైతులకు, పాల ఉత్పత్తిదారులకు ప్రయోజనం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పేర్ని నాని తన హయాంలో పాల డెయిరీలకు ఏం చేశారో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని, ఆ తర్వాత విజయ డెయిరీ గురించి మాట్లాడాలని గురుమూర్తి అన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, విజయ డెయిరీ వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తే ప్రజలు, రైతులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. చలసాని ఆంజనేయులు స్వచ్ఛందంగా రాజీనామా చేసిన విషయాన్ని కూడా రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోస్తా మురళీకృష్ణ, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ పాల్గొన్నారు.



# గుడివాడలో ఘనంగా 'ఇంటింటికీ టీడీపీ' : పాల్గొన్న ఎమ్మెల్యే రాము

గుడివాడ (చైతన్యరథం): పట్టణంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో 'ఇంటింటికి టీడీపీ' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం 19వ వార్డులో ఎమ్మెల్యే రాము కూటమి శ్రేణులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. బస్టాండ్ సెంటర్‌లో కూటమి శ్రేణులు ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఐఎంఏ హాల్ రోడ్డులోని వ్యాపార దుకాణాలను సందర్శించిన ఎమ్మెల్యే రాము వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలాజీ థియేటర్, పరిసర ప్రాంతాల్లోని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ నిర్వాహకులు, మోటార్ మెకానిక్ గ్యారేజీల యజమానులు, కార్మికులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సత్యనారాయణపురం పరిసర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే రాము.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. వార్డులో రోడ్ల సమస్యను పరిష్కరించినందుకు పలువురు ప్రజలు ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రాము.. వార్డులో నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తయిన వెంటనే తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని, గుడివాడ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాము పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. 19వ వార్డులో రోడ్ల సమస్యను పరిష్కరించామని, తాగునీటి సమస్యను కూడా నూతన పైప్‌లైన్ ద్వారా త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గుడివాడ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తమ ఇళ్లు, దుకాణాల వద్దకే వచ్చి ఎమ్మెల్యే రాము ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యేను పలువురు అభినందించారు. ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జనసేన నాయకులు సాయన రాజేష్,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మజ్జాడ నాగరాజు, పోలాసి ఉమా,షణ్ముఖ రెడ్డి, కంచనపల్లి సుబ్రమణ్యం, యార్లగడ్డ సుధారాణి,లింగం ప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాసరావు,నిమ్మగడ్డ సత్యసాయి, కడియాల గణేష్, వంగపండు ఆదినారాయణ, నేరుసు కాశి, ముళ్ళపూడి రమేష్ చౌదరి, మున్వర్, మౌలాలి, దేవరపల్లి కోటి,లోయ విజయ్, జీ. ఆనంద్, ఇమాన్యుయల్, 19వ వార్డు నాయకులు వల్లభనేని రత్నా బాబు, అట్లూరి కృష్ణ ప్రసాద్,ఖ. శ్రీనివాస్ వర్మ, గ్రా. నాంచారమ్మ, వేమూరి ప్రతిమ, ఎ. శ్రీనివాసరావు, పట్టపు రాజు వెంకటేశ్వరరావు, రాజులపాటి రవిప్రసాద్, ఖ. సూరి బాబు, పలువురు కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# ఇంటింటికీ అభివృద్ధి.. ప్రజల ముంగిట సంక్షేమం

## అడవిరావులపాడులో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విస్తృత ప్రచారం



నందిగామ (చైతన్యరథం): అడవిరావులపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నందిగామ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అడవిరావులపాడు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు తెలిపారు.ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# కార్యకర్తకు కష్టం వస్తే ముందుండేది టీడీపీనే

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను కష్టకాలంలో ఆదుకోవడం తెలుగుదేశం పార్టీ సంప్రదాయమని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మరోసారి చాటిచెప్పారు. పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు అకాల మరణంతో టీడీపీ కార్యకర్తల ప్రమాద భీమా పథకం కింద మంజూరైన రూ.5 లక్షల భీమా చెక్కును తన కుమారుడు మల్లిపెద్ది సుధీర్‌కి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అందజేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోని వారు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం కార్యకర్తల సంక్షేమాన్ని మాటల్లో కాదు, చేతల్లో నిరూపిస్తోందని అన్నారు, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలవడం టీడీపీ బాధ్యతగా భావిస్తుందన్నారు. స్వర్గీయ మల్లిపెద్ది వెంకటేశ్వరరావు సేవలను స్మరించుకున్న ఎమ్మెల్యే, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు...ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం


బాపట్ల (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని 'నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుండి ఎమ్మెల్యే గారు స్వయంగా అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను, ఇబ్బందులను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.



# భాష బతికితేనే సంస్కృతికి మనుగడ

## విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని

విజయవాడ(తుమ్మలపల్లి కళాక్షేత్రం) ఆధ్యాత్మికత, సాహిత్యం, సంస్కృతి, మానవతా విలువలను ప్రజల్లోకి తీసుకెళ్తూ 'శ్రీవాణి' మాసపత్రిక 500 సంచికలు పూర్తి చేయడం ఒక పత్రిక విజయమే కాదనీ విలువల పరిరక్షణకు సాగిన మహాయజ్ఞమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కొనియాడారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన 'శ్రీవాణి' 500వ సంచిక ఆవిష్కరణ మహోత్సవంలో భారత సర్వోన్నత న్యాయమూర్తి గా సేవలందించిన జస్టిస్ నూతలపాటి వెంకటరమణ, ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ లతో కలిసి ముఖ్యఅతిథిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ సమాజంలో సంచలనాలకు, వేగవంతమైన సమాచారానికి ప్రాధాన్యం పెరిగిన ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మికత, మానవత, నైతిక విలువలను కాపాడుతూ 'శ్రీవాణి' 500 సంచికల ప్రస్థానం సాగించడం అభినందనీయమన్నారు. 'శ్రీవాణి' చదివే పత్రిక మాత్రమే కాదని,జీవితాన్ని మార్చే పత్రిక అని చిన్ని పేర్కొన్నారు. విద్య ఉపాధిని ఇస్తుందనీ, విలువలు వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి అని ఆయన పేర్కొన్నారు. సమాజానికి సాహిత్యం కేవలం అద్దం కాదని, దిశానిర్దేశం చేసే మార్గదర్శి అని వివరించారు. ప్రముఖ కవి గురజాడ అప్పారావు చెప్పిన "దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్!" అన్న మాటలను ప్రస్తావిస్తూ సమాజం పట్ల బాధ్యత, మానవతా విలువలు ప్రతి ఒక్కరిలో పెరగాల్సిన అవసరం ఉందన్నారు. "భాష బతికితే సంస్కృతి బతుకుతుంది, సంస్కృతి బతికితే జాతి బతుకుతుంది" అని చిన్ని చెప్పారు. తెలుగు భాష, సాహిత్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా యువత సామాజిక మాధ్యమాలను వినియోగించడం తగ్గించి మంచి పుస్తకాలు చదివే అలవాటును పెంచుకోవాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారా ఆలోచనా విధానం, వ్యక్తిత్వం, సమాజం పట్ల బాధ్యత మరింత బలపడతాయని విద్యార్థులకు సూచించారు. శ్రీ సత్యసాయి బాబా సందేశమైన "డ్యూటీ ఈజ్ గాడ్, వర్క్ ఈజ్ వర్షిప్"లను ప్రస్తావించిన ఎంపీ కర్తవ్యాన్ని దైవంగా భావించి పనిచేయడమే నిజమైన సేవ అని గుర్తుచేశారు. ఆధ్యాత్మికతను, మంచి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లే కృషిలో 'శ్రీవాణి' తనదైన ముద్ర వేసిందని అభినందించారు. 'శ్రీవాణి'ని 500వ సంచిక వరకు తీసుకురావడంలో శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు అంకితభావం, నిరంతర కృషి ఎంతో గొప్పదని కేశినేని శివనాథ్ కొనియాడారు. ఒక పత్రికను ఇంత సుదీర్ఘకాలం కొనసాగించడం వెనుక సంపాదకులు, రచయితలు, పాఠకులు, నిర్వాహకుల సమష్టి కృషి ఉందన్నారు.మంచి పత్రికలను ఆదరించడం అంటే భావితరాలకు మంచి విలువలను అందించడమేనని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సానుకూల ఆలోచనలు విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



"మంచిని గ్రహిద్దాం.. మంచిని పెంచుదాం.. పది మందికి పంచుదాం" అని పిలుపునిచ్చారు.అదే స్ఫూర్తితో 'శ్రీవాణి' మరిన్ని సంచికలు పూర్తి చేసి తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. 500వ సంచికతో 'శ్రీవాణి' చారిత్రక మైలురాయిని చేరుకుందని, ఇది తెలుగు సాహిత్యానికి, విలువల ఆధారిత పత్రికా రంగానికి గర్వకారణమని కేశినేని శివనాథ్ పేర్కొంటూ నిర్వాహకులు, రచయితలు, పాఠకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు సాహితీవేత్తలు , విద్యావేత్తలు,శ్రీ వాణి మాస పత్రిక పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరికలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

ఇంకొల్లు (చైతన్యరథం): ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తుండడంతో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి ఆదరణ పెరుగుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇదుపులపాడు గ్రామానికి చెందిన 20 రజక కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే ఏలూరి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నమ్మకం పెరగడంతో వివిధ పార్టీలకు చెందిన వారు టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో చెన్నాయపాలెం వీరనారాయణ, అఖిల్, నాగ ముసలయ్య, అంకమ్మరావు, ప్రభుదాస్, సుబాన్, రాజు, వెంకటేష్, నరసయ్య, శ్రీను, కోటేశ్వరరావు, తిరుపతి స్వామి, పార్వతి, అరుణ, రామాదేవి, మస్తానమ్మ, పూర్ణ, శారద, సుజాత, సత్యవతి, మాలుతమ్మ, యంకాయమ్మ, నాగరపమ్మ, గోపి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంజి వెంకటరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేర్ని బాపయ్య, నాయకులు రంగారావు కళ్యాణ్, బ్రహ్మం తదితరులు ఉన్నారు.



## కొవ్వూరులో ఘనంగా ఇంటింటికీ టీడీపీ

కొవ్వూరు (చైతన్యరథం): తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే కొవ్వూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, మంజూరైన నిధులు, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలను ఇంటింటికీ తీసుకెళ్లారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కళాకారుల ఆవాసం తెలుగుగడ్డ

### గుంటూరు కొరిటెపాడులో చిత్రకళావీధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): తెలుగు గడ్డ కళాకారులకు నిలయమని, కళలను ప్రజల వాకిళ్ల వద్దకు తీసుకురావడమే అమరావతి చిత్రకళా వీధి లక్ష్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు నగరం కోరిటెపాడు మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక "అమరావతి చిత్రకళా వీధి" కార్యక్రమ ప్రారంభోత్సవంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కళాకారులకు, కళాభిమానులకు, విద్యార్థులకు ఇది ఒక అపూర్వ వేదికగా నిలుస్తుందని, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి ప్రతిభను ప్రజలకు పరిచయం చేసే అవకాశాన్ని కల్పించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. .గుంటూరు నగరం మొత్తం కళా వైభవంతో కళకళలాడుతోందని, అమరావతి చిత్రకళా వీధి ద్వారా ఎన్నో కళలు, ప్రతిభలు ప్రజల ముందుకు వస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "మనసులోని భావాలను, భావోద్వేగాలను రంగులు, గీతల రూపంలో వ్యక్తపరచడమే కళ. ప్రతి మనిషిలో ఒక కళాకారుడు ఉంటాడు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.నేటి ఆధునిక సాంకేతిక యుగంలో ఎన్నో డిజిటల్ సాధనాలు వచ్చినప్పటికీ, కళాకారుడి చేతివేళ్లలోని నైపుణ్యానికి ప్రత్యామ్నాయం లేదని గళ్ళా మాధవి అన్నారు. ఒక చిత్రకారుడు తన ఊహాశక్తిని, ఆలోచనలను, భావోద్వేగాలను రంగులతో ఆవిష్కరించే సామర్థ్యం ప్రత్యేకమని కొనియాడారు.కళలకు, కళాకారులకు నిలయంగా తెలుగు గడ్డ ఎప్పటినుంచో గుర్తింపు పొందిందని, ముఖ్యంగా గుంటూరు ప్రాంతం ఎన్నో కళాకారులను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వంటి మహనీయుల నుంచి సినీ, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తుల వరకు అందరినీ గౌరవించే సంస్కృతి గుంటూరు ప్రజలకు ఉందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా కళను ప్రజల వాకిళ్ల వద్దకు తీసుకురావడంతో పాటు కళాకారులు తమ సృజనలను ప్రదర్శించేందుకు, ప్రజలు వాటిని కొనుగోలు చేసి ప్రోత్సహించేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం గుంటూరు నగరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, రహదారి అభివృద్ధి పనులు సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో కొంత ట్రాఫిక్ అసౌకర్యం ఏర్పడుతున్నప్పటికీ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. విద్యార్థులను, యువ కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులకు కొత్త ఉత్సాహం వచ్చిందని గళ్ళా మాధవి అన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కళారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కళాకారులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వ విధానాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. కళలను, సంస్కృతిని పరిరక్షిస్తూ కళాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గుంటూరు ప్రాంతంలోని కళాభిమానులందరూ అమరావతి చిత్రకళా వీధిని సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని, వారి కృషిని అభినందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరుతూ, ఈ అద్భుతమైన సాంస్కృతిక మహోత్సవంలో భాగస్వామ్యం కావడం తనకు ఆనందంగా ఉందని గళ్ళా మాధవి తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని అభినందించారు. కళలకు, కళాకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ఇతర ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు

## మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన రవాణా సౌకర్యం



### గజ్జెలవారిపల్లి తారురోడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

కొండాపురం (చైతన్యరథం): కొండాపురం మండలం గరిమెనపెంట పంచాయతీ పరిధిలోని చల్లగిరిగల గ్రామం నుంచి గజ్జెలవారిపల్లి గ్రామం వరకు రూ.86 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన నూతన తారురోడ్డును ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు రహదారిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రహదారి నిర్మాణంతో చల్లగిరిగల, గజ్జెలవారిపల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యంగా రహదారులు కేవలం రాకపోకల కోసం మాత్రమే కాకుండా గ్రామీణ ఆర్థికాభివృద్ధికి, రైతుల ప్రగతికి, విద్యా వైద్య సౌకర్యాల చేరువకు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కీలకమైన మౌలిక వసతులు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు కూడా పట్టణ ప్రాంతాలకు సమానంగా మౌలిక వసతులు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, మరమ్మతులు, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. "గుంతలు లేని రహదారులు.. సురక్షితమైన ప్రయాణం.. మెరుగైన రవాణా సౌకర్యం" అనే లక్ష్యంతో నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల చిరకాల అవసరాలను గుర్తించి రూ.86 లక్షల నిధులతో తారురోడ్డును నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి, కూటమి ప్రభుత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు పనికిరాని వైసీపీ దీక్షలు

నెల్లూరు (చైతన్యరథం): నల్ల రిబ్బన్, హైరర్స్ దుకాణాలకు తప్ప వైసీపీ నిరాహార దీక్షల వల్ల ఎవరికీ ఉపయోగం లేదని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఎద్దేవా చేశారు. బాధితులు లేని, డీఎస్సీ అభ్యర్థుల మద్దతు లేని నిరాహార దీక్షలను నిర్వహించడం వైసీపీకే చెల్లిందన్నారు. పదే పదే తప్పుడు ప్రచారాలతో మెగా డీఎస్సీ పై బురద చల్లేందుకు వైసీపీ నేతలు రోజుకో డ్రామాను రోడ్లపై ప్రదర్శిస్తున్నారన్నారు. అక్టోబర్ నెలలో మరో మారు డీఎస్సీ నిర్వహించేందుకు నారా లోకేష్ సిద్ధమవుతుండడంతో జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారన్నారు. పదవ తరగతిలో ప్రశ్నాపత్రాలను కాపీ చేసి దొరికిపోయిన జగన్, కాక్రోచ్ ఉద్యమాన్ని కాపీ చేయబోయి అభాసుపాలు అయ్యారన్నారు. రెండేళ్లలో 23 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడంతోపాటు 24 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. మెగా డీఎస్సీ పై ఇప్పటికే ప్రభుత్వ అధికారులు మూడుసార్లు వివరణ ఇచ్చారని గుర్తు చేశారు. డీఎస్సీ అభ్యర్థుల మెరిట్, ఎంపిక జాబితాను ప్రభుత్వం వెబ్సైట్లో అందరికీ అందుబాటులో ఉంచిందన్నారు. టెట్ వ్రాయకపోయినా క్రీడాకోటాలో ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. క్రీడా సర్టిఫికేట్లను రాష్ట్ర కమిటీ పరిశీలించింది, వాటిని జారీ చేసిన అసోసియేషన్, ఫెడరేషన్, యూనివర్సిటీల నుంచి ధ్రువీకరణ పొందిందన్నారు. మెగా డీఎస్సీలో మెరిట్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేశామన్నారు. కొందరు అభ్యర్థులకు మెరిట్ ఉన్నప్పటికీ హారిజాంటల్ రిజర్వేషన్ కారణంగా ఇతర అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. అధికారులు ఈ విషయంపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. గుడ్డ కాల్చి మొహాన వేస్తాం, బురద చల్లేస్తాం.... అన్న రీతిలో వైసిపి నేతల వ్యవహార శైలి ఉందని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు కాక్రోచ్ ఉద్యమాన్ని కాపీ చేయాలని ప్రయత్నించి జగన్ నవ్వుల పాలు అవుతున్నారన్నారు. .కొత్త డీఎస్సీలు ప్రకటించాలని, ఉద్యోగాల సంఖ్య పెంచాలని కోరుతూ నిరాహార దీక్షలు చేపట్టడం సాధారణమే.. కానీ డిఎస్సి



అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేసేందుకు, భవిష్యత్తులో డీఎస్సీలు రాకుండా అడ్డుకునేందుకు నిరాహార దీక్షలు చేయడం తొలిసారి చూస్తున్నాం. మెగా డిఎస్సీ ద్వారా రికార్డు స్థాయిలో 15941 టీచర్ పోస్టుల భర్తీతో నిరుద్యోగుల కలలను నిజం చేసిన నారా లోకేష్ అక్టోబర్ నెలలో మరో మారు డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధమవుతుండడంతో జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 23 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడంతోపాటు 24 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు ఒప్పందాలు(మీఖ) చేసుకుంది.

మెగా డీఎస్సీ ద్వారా 15941 టీచర్ పోస్టులను మరియు 6100 కానిస్టేబుల్, 411 సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. 2026 ఉగాది నాడు 10 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కి జాబ్ కేలండర్ ను విడుదల చేసింది. గ్రూప్ 1,2 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. స్కిల్ డెవలప్మెంట్, జాబ్ మేళాలు నిర్వహించి 92,149 ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. 3619 కాంట్రాక్టు లెక్చరర్స్ సేవలను పునరుద్ధరించింది. ఎమ్మెస్ ఎంఈ ద్వారా 248906 ఉపాధి అవకాశాలను, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64035 ఉద్యోగాలను, ఐటీ ఎలక్ట్రానిక్ రంగంలో 13866 ఉద్యోగాలను, పర్యాటక రంగంలో 5028 ఉద్యోగాలను కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 729 నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసింది కూటమి ప్రభుత్వం. 2.3 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రామ, సచివాలయం ఉద్యోగాలతో సరి పెట్టారు. వాలంటీర్ల పేరిట ఉద్యోగాల్ని సృష్టించి 5 వేల రూపాయల జీతంను ముష్టిగా వేసి ఉన్నత విద్యావంతుల్ని సైతం అప్రయోజకులుగా మార్చింది. గ్రాడ్యుయేట్స్ లో 24% నిరుద్యోగంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత వైసిపి ప్రభుత్వం దే. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక లో ఇది బట్టబయలు అయింది. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయన్న నమ్మకం లేక రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని చీ=జ నివేదిక తెలిపింది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ×దీవీ, ꠱దీజ వంటి సంస్థలు, అమర్ రాజా వంటి కంపెనీలు బలవంతంగా గెంటివేయబడ్డాయి. యువత పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వంటివి విచ్చలవిడిగా అందుబాటులో ఉండడంతో యువత భవిష్యత్తు ప్రశ్నర్థకమైందని ఆవేదన వ్యక్తం చేశారు.



# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం!

## నందికొట్కూరు శాసనసభ్యుడు గిత్త జయసూర్య

నందికొట్కూరు (చైతన్యరథం): నందికొట్కూరు మండలం నాగుటూరు గ్రామంలో నిర్వహించిన "కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికి" ప్రచార కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యుడు గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి గ్రామ నాయకులు మల్లికార్జున రెడ్డి, మద్దిలేటి, కిరణ్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై జగన్ కపట నాటకం

## స్థానిక ఎన్నికల కోసమే వైసీపీ అసత్య ప్రచారం: గొల్ల నరసింహా యాదవ్



తిరుపతి (చైతన్యరథం): మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న విమర్శలు రాజకీయ లబ్ధి కోసం ఆడుతున్న 'జగన్నాటకాలు' అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ గొల్ల నరసింహా యాదవ్ మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించేందుకు వైసీపీ అసత్య ప్రచారానికి తెరలేపిందని ఆరోపించారు. తిరుపతిలో తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించి, అర్హత, ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కర్నూలులో మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన 'ఆత్మగౌరవ సంఘీభావ ర్యాలీ' వైసీపీ అసత్య ప్రచారానికి గట్టి సమాధానమని నరసింహ యాదవ్ అన్నారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన యువతే స్వయంగా వైసీపీ ఆరోపణలను ఖండించడం గమనించాల్సిన విషయమన్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న వైసీపీకి ఇప్పుడు డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. నారా లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించలేని జగన్ డీఎస్సీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగ యువతను వివాదాల్లోకి లాగితే రాష్ట్ర యువత వైసీపీని క్షమించదని హెచ్చరించారు. అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని, కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనను ప్రజలు గమనిస్తున్నారని నరసింహ యాదవ్ పేర్కొన్నారు.



# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

## చేనేత కుటుంబాలకు ఆదోని కూటమి నేతల భరోసా

ఆదోని (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తూ చేనేత వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందనని కూటమి నేతలు పేర్కొన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి, చేనేత వర్గాలకు రూ.25,000 ఆర్థిక సహాయం అందించడం పట్ల చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. చేనేత కుటుంబాల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం వారి ఖాతాల్లో జమ అయిన విషయంపై కూటమి నేతలు కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సంతోషాన్ని తెలుసుకున్నాము. ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా నిలవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆదోని నియోజకవర్గంలోని పెద్ద శక్తి గుడి వద్ద చేనేత వర్గాల, మార్కెట్ యార్డ్ చైర్మన్ శారదా భాయ్, జిందె శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆదోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యుడు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని చేనేత కార్మికులకు తమ మద్దతు తెలిపారు. ముఖ్య అతిథిగా ఆదోని నియోజవర్గ అబ్జర్వర్ కేశవ రెడ్డి, రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ "నేతన్న సేవ" కార్యక్రమం కింద, ఆదోని నియోజకవర్గంలో 238 మంది చేనేత వర్గాలకు రూ.57,50,000 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. చేనేత కార్మికుల సంక్షేమం, ఆర్థిక భరోసా, వారి జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. చేనేత కుటుంబాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.

చేనేతలకు నేతన్న సేవలో పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేతకూ ఏడాదికి రూ.25 వేలు అందించనున్నాం. చేనేత వృత్తిదారులకు ప్రభుత్వ పరంగా అండాలనే ఉద్దేశంతో నూతన పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అర్హులైన నేతన్నలందరికీ వయస్సు సంబంధం లేకుండా నేతన్న సేవలో పథకాన్ని వర్తింప జేస్తామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలతో పాటు హామీ ఇవ్వని పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అమలు చేస్తున్నారు. చేనేతలకు నేతన్న సేవలో పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేతకూ ఏడాదికి రూ.25 వేలు అందించనున్నామన్నారు. చేనేత వృత్తిదారులకు ప్రభుత్వ పరంగా అండాలనే ఉద్దేశంతో నూతన పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అర్హులైన నేతన్నలందరికీ వయస్సు సంబంధం లేకుండా నేతన్న సేవలో పథకాన్ని వర్తింప జేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేనేత వర్గాలు, టిడిపి నాయకులు కార్యకర్తలు, వార్డ్ ప్రజలు, వార్డు నాయకులు పాల్గొన్నారు

# ప్రవాసాంధ్రుల సంక్షేమమే లక్ష్యం



## ఏపీఎన్ఆర్టీఎస్ గల్ఫ్ రీజినల్ కో-ఆర్డినేటర్ కంచన శ్రీకాంత్

## కువైట్‌లో నూతన కో-ఆర్డినేటర్లకు ఘన సన్మానం

**కువైట్:** ప్రవాసాంధ్రుల సంక్షేమమే తమ లక్ష్యమని ఏపీఎన్ఆర్టీఎస్ గల్ఫ్ రీజినల్ కో-ఆర్డినేటర్ కంచన శ్రీకాంత్ పేర్కొన్నారు. కువైట్‌లో ఏపీఎన్ఆర్టీఎస్ కో-ఆర్డినేటర్లుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలని ఆయన కోరారు. కువైట్‌లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులందరికీ ఏపీఎన్ఆర్టీఎస్ అందిస్తున్న సేవలను మరింత చేరువ చేయడంతో పాటు సంస్థ సభ్యత్వాలను విస్తృతంగా పెంచేందుకు ప్రతి కో-ఆర్డినేటర్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏపీఎన్ఆర్టీఎస్ నూతన కో-ఆర్డినేటర్ల అభినందన సభ గల్ఫ్ రీజినల్ కో-ఆర్డినేటర్ కంచన శ్రీకాంత్, గల్ఫ్ జనసేన నాయకులు అంజన్‌కుమార్, ఆకుల రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. బాధ్యతలు స్వీకరించిన కో-ఆర్డినేటర్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రవాసాంధ్రులకు అవసరమైన సేవలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితుల్లో అందించే సహకారంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రవాసాంధ్ర భరోసా భీమా పథకంపై ప్రత్యేకంగా చర్చించారు. విదేశాల్లో పనిచేస్తున్న ప్రవాస కార్మికులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో భీమా ప్రాధాన్యతను వివరించారు. కువైట్‌లోని ప్రతి తెలుగు ప్రవాస కుటుంబానికి ఈ భీమా ప్రయోజనాలను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఏపీఎన్ఆర్టీఎస్ కో-ఆర్డినేటర్లుగా బాధ్యతలు స్వీకరించిన కుంచా నగేష్, జోగినేని నాగేంద్రబాబు, కొమ్మినేని బాలాజీ, సానబోయిన ఫణీంద్ర, చింతల వెంకటేష్, అప్పిన చిరంజీవి, గుంటూరు శంకర్, గిడుగు రాంబాబులను ఘనంగా సన్మానించారు. కోలా శ్రీకాంత్, గ్రందే ప్రసాద్, సిశెట్టి మల్లికార్జునలకి అభినందనలు తెలిపారు.

ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్టీఎస్ చైర్మన్ వేమూరి రవి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, జనసేన ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తల్లూరి, గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ కేసరి త్రిమూర్తులులకు కుంచన శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాబోయే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గల్ఫ్‌లోని ఆరు దేశాల్లో సమన్వయంతో ఐదు వేల మంది ప్రవాసాంధ్రులకు ఉచిత ప్రవాసాంధ్ర భరోసా భీమా సభ్యత్వాలు కల్పించే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. గల్ఫ్ దేశాల్లోని తెలుగు ప్రవాసుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తూ, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏపీఎన్ఆర్టీఎస్ సభ్యత్వ నమోదు, ప్రవాసాంధ్ర భరోసా భీమా విస్తరణ కార్యక్రమాలకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని గల్ఫ్ జనసేన నాయకులు తెలిపారు. ప్రవా సాంధ్రుల సంక్షేమం కోసం ఏపీఎన్ఆర్టీఎస్, జనసేన నాయకత్వం సమన్వయంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.


కార్యక్రమంలో గల్ఫ్ జనసేన నాయకులు అంజన్‌కుమార్, ఆకుల రాజేష్, ఇమ్మిడిశెట్టి సూర్య, జగిలి ఓబులేష్, షేక్ అలీ, గంగారపు చంద్రశేఖర్, రెడ్డిచర్ల ఆంజనేయులు, నల్లంశెట్టి కిషోర్, కుంచ శివ తదితరులు పాల్గొన్నారు.



## 'భావ వ్యక్తీకరణకు భాషే ప్రధానం'

**డల్లాస్:** భాష అంతరిస్తే జాతి అంతరిస్తుందని, భావ వ్యక్తీకరణకు భాషే ప్రధానమని 'ఈనాడు' దిన పత్రిక ఎడిటర్ మానికొండ నాగేశ్వరరావు అన్నారు. తమ మూలాలను కాపాడుకోవడానికి మాతృ భాషను పరిరక్షించుకోవాలని ఆయన సూచించారు. డల్లాస్‌లోని మెలిస్సాలో శుభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నలజల నాగరాజు తన తండ్రి స్మారకార్థం నిర్వహిస్తున్న ఎన్వీఎల్ గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు అన్నమనేని శ్రీరామ్తో కలిసి 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు హాజరైన వారందరి సందేహాలకు సమగ్రంగా సమాధానమిచ్చారు. మన సంస్కృతి, సంప్రదాయాలు తదుపరి తరాలకు అందాలని, అందుకోసం పిల్లలను వారి పెద్దలకు దగ్గర చేయాలని సూచించారు. ఒకప్పుడు సమాజానికి దిశానిర్దేశం చేసిన జర్నలిజం కూడా అన్ని రంగాల మాదిరిగానే విశ్వాసం కోల్పోతోందని, ముఖ్యంగా ముద్రణా రంగం ఉనికే ప్రశ్నార్థకంగా మారిందని సీనియర్ జర్నలిస్టు అన్నమనేని శ్రీరామ్ అన్నారు. శాటిలైట్, డిజిటల్ మీడియా రాకతో చోటుచేసుకున్న మార్పులను ఆయన వివరించారు.

## ట్రెక్కింగ్‌కు వెళ్లిన భారత సంతతి పీహెచ్‌డీ విద్యార్థి మృతి



**కాలిఫోర్నియా:** పీహెచ్‌డీ కోసం అమెరికా వెళ్లిన భారత సంతతికి చెందిన విక్రమ్ ముబాయి జీవితం విషాదంగా ముగిసింది. రెండు రోజుల క్రితం ఒంటరిగా ట్రెక్కింగ్‌కు వెళ్లిన అతడు అనూహ్యంగా ప్రాణాలు కోల్పోయాడు. కాలిఫోర్నియా యూనివర్సిటీలో చదువుతున్న అతడు విగతజీవిగా కనిపించాడు. విషయం తెలిసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంటబర్బరాలోని కాలిఫోర్నియా యూనివర్సిటీలో కెమికల్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ చేస్తున్న విక్రమ్ ముబాయి రెండు రోజుల క్రితం హైకింగ్ (అడవులు, కొండ ప్రాంతాలు, పర్వతాల గుండా నడవడం)కు వెళ్లాడు. వారాంతం నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీన ఒంటరిగా పైన్ లేక్స్ ప్రాంతంలో హైకింగ్‌కు వెళ్లిన అతడు ఒక్కసారిగా అదృశ్యమయ్యాడు. విక్రమ్ నుంచి ఫోన్ రాకపోవడంతో అప్రమత్తమైన అతడి కుటుంబ సభ్యులు, స్నేహితులు పోలీసులకు సమాచారమిచ్చారు. దాంతో అతడి ఆచూకీ కోసం పోలీసులు గాలించారు. చివరకు రెండు రోజుల తర్వాత ఈ నెల 3న హైకింగ్‌కు వెళ్లిన పైన్ లేక్స్‌లోనే విక్రమ్ మృతదేహం లభించింది. విక్రమ్ సోదరుడు 'రెడ్డిట్' పోస్ట్ ప్రకారం అతడు ఆగస్టు 1వ తేదీన పైన్ లేక్స్ ప్రాంతం నుంచి రాత్రి 8.30 గంటల సమయంలో కుటుంబసభ్యులకు ఫోన్ చేశాడు. అతడు మాట్లాడుతుండగానే జీపీఎస్ కనెక్షన్ కట్ అయింది. కాసేపటికి విక్రమ్ తమతో మాట్లాడుతాడని వారనుకున్నారు. కానీ అతడు ఫోన్ చేయలేదు. దాంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారమిచ్చారు.

## రైజింగ్ స్టార్ నారా లోకేష్

### కవర్ స్టోరీ ప్రచురించిన ఫార్చ్యూన్ ఇండియా

రాష్ట్రంలో పెట్టుబడుల కోసం గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, యువ నేత నారా లోకేష్ కృషిని హైలైట్ చేస్తూ ప్రతిష్టాత్మక బిజినెస్ మ్యాగజైన్ ఫార్చ్యూన్ ఇండియా ఆగస్టు నెల సంచికను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం మంత్రి నారా లోకేష్ రూపొందించిన బ్లూప్రింట్, ఏపీని నెం.1గా తీర్చిదిద్దేందుకు ఆయన పడుతున్న శ్రమను ప్రశంసిస్తూ రైజింగ్ స్టార్ అంటూ ఆ పత్రిక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఫార్చ్యూన్ ఇండియా ఆగస్టు సంచిక... భారతదేశపు యువ వ్యాపార దిగ్గజాలు, దార్శనికుల ఆలోచనలను సాక్షాత్కరించింది. కార్పొరేట్ ఇండియా భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మేధావులను వెలుగులోకి తెచ్చే వార్షిక '40 అండర్ 40' జాబితా దీనికి నాయకత్వం వహించింది.




# ప్రవాస కుటుంబాలకు తీపి కబురు

## విజిట్ వీసా నుంచి ఫ్యామిలీ రెసిడెన్సీగా మార్పిడికి అవకాశం

**కువైట్:** కువైట్‌లో ఉంటున్న ప్రవాసుల కుటుంబ సభ్యులకు జారీచేసే 'ఫ్యామిలీ విజిట్ వీసా'లను శాశ్వత ఆర్టికల్-22 (ఫ్యామిలీ/డిపెండెంట్) రెసిడెన్సీగా మార్చుకునే విధానంపై అధికారులు స్పష్టమైన నిబంధనలను ప్రకటించారు. నెలకు కనీసం 800 కువైటీ దినార్లు (KD 800) వేతనం పొందుతున్న ప్రవాసులు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి అర్హులని స్పష్టం చేశారు. అర్హత ఉన్నవారు తమ భార్య, 18 ఏళ్లలోపు కుమారులు, 21 ఏళ్లలోపు అవివాహిత కుమార్తెల విజిట్ వీసాలను రెసిడెన్సీగా మార్చుకోవచ్చు. ఇందుకుగాను వీసా బదిలీ రుసుము కింద KD 150తో పాటు ఆరోగ్య బీమా, రెసిడెన్సీ స్టాంపు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.




**ప్రత్యేక మినహాయింపులు ఇవే..**

- నిర్ణీత వేతన అర్హత లేని కొన్ని దరఖాస్తులను అధికారులు మానవతా దృక్పథంతో ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా పరిశీలిస్తారు.
- ఏడాదిలోపు వయసున్న పిల్లల తల్లికి కువైట్‌లో చెల్లుబాటు అయ్యే రెసిడెన్సీ ఉంటే ఆ చిన్నారి విజిట్ వీసాను రెసిడెన్సీగా మార్చుకోవచ్చు.
- భార్య గత రెసిడెన్సీ గడువు ముగిసి ఏడాదిలోపు మాత్రమే అయి ఉంటే భర్త ఆమె కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఈ తరహా ప్రత్యేక కేసులకు 'రెసిడెన్సీ వ్యవహారాల డైరెక్టర్ జనరల్' ఆమోదం తప్పనిసరి.

**వర్క్ పర్మిట్‌గా మార్చడం కుదరదు**

కుటుంబ సభ్యులకు జారీ చేసిన విజిట్ వీసాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్టికల్-18 (వర్క్ పర్మిట్/ఉద్యోగ వీసా)గా మార్చుకునే అవకాశం లేదని అధికారులు తేల్చి చెప్పారు. అర్హత ఉన్న సందర్భాల్లో వాటిని కేవలం ఆర్టికల్-22 (డిపెండెంట్) కింద మాత్రమే మార్చుకోవాలని సూచించారు.



## వలపు వల..
## రూ.కోట్లు దోచిన మాయలాడి!

సోషల్ మీడియాలో వల వేసి యువకులను ఆకర్షించి ఓ యువతి కోట్లు వసూలు చేసిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్‌కు చెందిన ఓ హైకోర్టు న్యాయవాది పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పల్లవి సింగ్ రాజ్‌పుత్ అనే యువతి టిండర్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పురుషులతో పరిచయం పెంచుకునేదని ఫిర్యాదులో న్యాయవాది పేర్కొన్నారు. ఆ తర్వాత వారితో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకునేదని తెలిపారు. వారితో సన్నిహితంగా ఫొటోలు, వీడియోలు తీసుకునేదని.. అనంతరం వాటిని అడ్డుపెట్టుకుని డబ్బులు డిమాండ్ చేసేదని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోతే అత్యాచారం, హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో ఇరికిస్తామని బెదిరించేదని చెప్పుకొచ్చారు. ఆ విధంగా ఇప్పటివరకు రూ.6 కోట్లకు పైగా ఆమె వసూలు చేసినట్లు తెలిపారు. మరోవైపు, డబ్బులు ఇవ్వని ఐదుగురిని పలు కేసుల్లో ఆమె జైలుకు పంపిందని వెల్లడించారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకునేందుకు ఆమె వేర్వేరు పేర్లతో సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగించేదని వివరించారు. ఈ వ్యవహారంలో పల్లవి సింగ్ రాజ్‌పుత్‌కు మరో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు సహకరించినట్లు న్యాయవాది చెప్పారు.

కాగా, పల్లవి రాజ్‌పుత్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ ఫొటోలో మంచంపై పెద్ద మొత్తంలో కరెన్సీ నోట్ల కట్టలు ఉండగా.. వాటి పక్కన ఆమె పడుకుని ఉంది. అలాగే, మరో ఫొటోలో చేతిలో తుపాకీ పట్టుకుని కనిపిస్తోంది. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు అకాలీదళ్ మద్దతు

డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రకటించారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన బాదల్ ఈ ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక్క స్థానం మాత్రమే స్థానం ఉంది.



# మన యువత శక్తి అపారం

**- వికసిత్ భారత్ ప్రయాణంలో అదే కీలకం**
**- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ**



మన దేశ యువత శక్తి, సామర్థ్యాలపై తనకు అపారమైన నమ్మకం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ దిశగా సాగే మన దేశ ప్రయాణానికి వారి అవసరం ఎంతో ఉందని తెలిపారు. అయితే, ఏ తరం వారైనా దేశ బాధ్యతను విస్మరించొద్దని సూచించారు. శనివారం ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఐఐటీ ఢిల్లీ గ్రాడ్యుయేట్లను చూస్తుంటే గర్వంగా ఉంది. ఇప్పుడు చదువు పూర్తిచేసుకుని మీరు అడుగుపెట్టే బయటి ప్రపంచం చాలా వేగంగా మారుతోంది. సాంకేతికత దగ్గర్నుంచి అనేక రంగాల్లో విస్తృత మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాబోయే 20-30 ఏళ్లలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. అందువల్ల జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండాలి. నిత్య విద్యార్థిలా నేర్చుకోవాలి. అలాంటి వారే విజేతలుగా నిలుస్తారని విద్యార్థులకు మోదీ మార్గనిర్దేశనం చేశారు.

**సవాళ్ల వెంటే పరిష్కారం..**

మార్పు అనేది సవాళ్లు, అవకాశాలతో కూడుకుని ఉంటుంది. జీవితం మనకు ఎన్నో సమస్యలు తీసుకొస్తుంది. కానీ, ఆ సమస్యలే అవకాశాలు కల్పిస్తాయి. మీకు పెద్ద సవాలు ఎదురైనప్పుడు దాన్ని చూసి భయపడకండి. దాన్ని చిన్న చిన్న భాగాలుగా విడదీసి చూడండి. కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యమే సవాళ్లను అవకాశాలుగా మార్చగలదు. అందుకే, ప్రశ్నించడం కాదు.. సమస్యకు పరిష్కారం కనుగొనడంపై దృష్టిపెట్టాలని మోదీ సూచించారు.

ప్రతి తరానికి జాతీయ బాధ్యత ఉంటుంది. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కూడా భాగస్వామి కావాలి. వచ్చే 30-35 ఏళ్లలో మీరు ఏం చేస్తారన్నదే.. వికసిత్ భారత్‌ను నిర్ణయిస్తుంది. అందువల్ల మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా సరే.. ఈ దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందనేది ఆలోచించాలి. దేశ ప్రయోజనాల కోసం మనం ఏం చేయగలమనేది ప్రశ్నించుకోవాలని విద్యార్థులకు ప్రధాని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు దీనదయాళ్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను ప్రదానం చేశారు. పతకాలు స్వీకరించిన వారిలో ఒకరిద్దరే మహిళలు ఉన్నారని, వీరి సంఖ్య ఎక్కువగా ఉంటే బాగుండేదని మోదీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐఐటీ ఢిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన 'పరం ప్రజ్ఞ'ను ఆయన ప్రారంభించారు.

# 'డీప్‌ఫేక్'ను కట్టడి చేయండి

**- మెటాకు కేంద్రం ఆదేశాలు**




సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో వస్తున్న డీప్ ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోవాలని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వేదికల మాతృసంస్థ 'మెటా'ను కేంద్రం ఆదేశించింది. సోషల్ మీడియా వేదికల్లో డీప్ ఫేక్ వీడియోలు.. బాలలపై లైంగిక వేధింపుల మెటీరియల్‌పై 'మెటా' ప్రతినిధుల బృందంతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. డీప్ ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోవాలని కేంద్రం ఆదేశించింది. సోషల్ మీడియా వేదికల్లో ఉండే కంటెంట్‌కు ఆయా సంస్థలే బాధ్యత వహించాలని పేర్కొంది. భారత చట్టాలకనుగుణంగా మెటా మాధ్యమాలు ఎంత మేరకు నడుచుకుంటున్నాయన్నదాని పై అధికారులు ఆ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ రికమండేషన్ అల్గోరిథమ్‌ల గురించి ఆరా తీశారు.

కంపెనీ ప్రతినిధులతో జరిపిన సమావేశాల ఫలితాలను సమీక్షించిన తర్వాత తదుపరి చర్యలపై కార్యాచరణను ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కూడా స్థానిక చట్టాలను పాటిస్తున్నాయా లేదా అనే విషయాలను కేంద్రం నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. చర్చల్లో భాగంగా.. తమ ప్లాట్‌ఫామ్‌ల్లోని డీప్ ఫేక్‌లపై కేంద్రం వ్యక్తం చేసిన ఆందోళనలపై మెటా స్పందించింది. అటువంటి కంటెంట్‌ను నిలిపివేసేందుకు తమ వద్ద పలు పరిష్కారాలు ఉన్నాయని తెలిపింది.

ఇటీవల ప్రధాని మోదీ విడుదల చేసిన ఓ వీడియో సందేశాన్ని ఫేస్‌బుక్ కొన్ని గంటల పాటు నిలిపివేసినందుకు సమన్లు జారీ చేయడంతో దాని మాతృసంస్థ 'మెటా' ప్రతినిధుల బృందం భారత్‌కు విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లోని ఇతర కంటెంట్‌పైనా కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతోంది. మెటా ప్రపంచ వ్యవహారాల హెడ్ జోయెల్ కప్లన్ నేతృత్వంలోని బృందంతో.. కేంద్ర ఐటీమంత్రి అశ్వినీ వైష్ణవ్ సహా పలువురు అధికారులు చర్చిస్తున్నారు.



## కేరళ పర్యటనలో
# ట్రంప్ చిన్నల్లుడు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిన్న అల్లుడు మైఖెల్ బౌలోస్ భారత్‌లో పర్యటిస్తున్నారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా శనివారం కేరళలోని కొచ్చికి చేరుకున్నారు. ఆయనతో పాటు భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మైఖెల్ బౌలోస్ అలప్పుళలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

కాగా కేరళ ముఖ్యమంత్రి సతీశన్‌తో మైఖెల్ చర్చలు జరిపారని వార్తలు వస్తున్నప్పటికీ.. ఆ కథనాలను సీఎం కార్యాలయం ఖండించింది. అమెరికా రాయబారి సెర్గియో గోర్ తో మాత్రమే సతీశన్ చర్చలు జరిపారని.. వాటిలో ట్రంప్ అల్లుడు పాల్గొనలేదని స్పష్టం చేసింది. ఈ పర్యటనపై అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ మైఖెల్.. తమ రాయబారి సెర్గియో గోర్ దశాబ్ద కాలంగా మంచి స్నేహితులని తెలిపింది. ఆయనను కలిసేందుకే ఈ ఏడాది రెండోసారి భారత పర్యటనకు వచ్చారని వెల్లడించింది. కాగా ఈ ఏడాది మేలో కూడా మైఖెల్ తన సతీమణి, ట్రంప్ కుమార్తె అయిన టిఫానీతో కలిసి భారత్‌లో పర్యటించారు.

# నడిరోడ్డుపై భారీ గుంత



ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇటీవల రహదారులు కుంగిపోవడం, పగుళ్లు ఏర్పడటం వంటి సమస్యలు ప్రయాణికులను తీవ్రంగావేధిస్తున్నాయి. మొన్నటికి మొన్న రూ.4,200 కోట్లతో నిర్మించిన లక్నో-కాన్పూర్ ఎక్స్‌ప్రెస్‌వేలో ప్రారంభించిన కొన్ని రోజులకే పగుళ్లు ఏర్పడగా.. తాజాగా ఆగ్రాలోని కమలా నగర్‌ప్రాంతంలో రోడ్డు ఒక్కసారిగా కుంగిపోయింది. రోడ్డు కుంగిపోయి ఏకంగా పెద్ద గుంతే ఏర్పడింది. ప్రమాద సమయంలో ఆ రహదారిపై వాహనాలు వెళ్లకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకుని అటువైపుగా వాహనాలు వెళ్లకుండా నియంత్రించారు. అయితే, రోడ్డుపై భారీ గొయ్యి ఏర్పడిన కమలా నగర్ ప్రాంతానికి సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు నితిన్ కోహ్లీ చేరుకున్నారు. తన అనుచరులతో కలిసి అక్కడికి వచ్చిన ఆయన.. నిచ్చెన సహాయంతో గుంతలోకి దిగారు. అక్కడే నిలబడి ప్రభుత్వం, అధికారులపై విమర్శలు గుప్పించారు. వర్షాకాలంలో పదేపదే ఇలాంటిఘటనలు జరుగుతున్నాయని కోహ్లీ మండి పడ్డారు.అయినా అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదని ఆగ్రహించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల్లో తీవ్ర అవినీతి జరుగుతోందని, అందుకే ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని కోహ్లీ ఆరోపించారు.

# రష్యా చమురు కొంటే..టారిఫ్‌ల మోత

## - కీలక బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం



భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్, చైనా సహా రష్యా చమురు కొనుగోలు చేసే పలు దేశాలపై అధిక సుంకాలు విధించేలా అమెరికా అధ్యక్షుడికి అధికారాలు కట్టబెట్టే బిల్లుకు పెద్దల సభ సెనేట్ భారీ మెజారిటీతో ఆమోదం తెలిపింది. దివంగత సెనేటర్ లిండ్సే గ్రాహమ్ విశేష కృషితో ఆయన పేరిట తెరపైకి వచ్చిన ఈ బిల్లుకు 86-11 మెజారిటీతో ఆమోదం లభించింది.

ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే భారత్, చైనా సహా రష్యా చమురు, సహజవాయువు కొనుగోలు చేసే టాప్ దేశాలపై 100 శాతం సుంకాలు విధించే అవకాశం ఉంది. అయితే, తమ అవసరాల్లో 15 శాతం మాత్రమే రష్యా నుంచి దిగుమతి చేస్తూ, దిగుమతులను మరింత తగ్గించేందుకు ప్రయత్నిస్తున్న దేశాలకు ఈ బిల్లులో మినహాయింపును ఇచ్చారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇతర మిలిటరీ అధికారులపై మరిన్ని ఆంక్షలు విధించే అంశాలను కూడా బిల్లులో పొందుపరిచారు. యూఎస్ ఆంక్షల నుంచి తప్పించుకునేందుకు ఇతర పేర్లతో కార్యకలాపాలు సాగిస్తున్న ఆయిల్ ట్యాంకర్లపై కూడా ఆంక్షలను విస్తృత పరిచే నిబంధనలు బిల్లులో ఉన్నాయి.

ఆగస్టు 31న ఈ బిల్లు ప్రతినిధుల సభ ముందుకు రానుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అమెరికా అధ్యక్షుడి సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై 100శాతం సుంకాల మోత మోగనుంది.

ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్ బాంబుగా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇంధన ప్రాజెక్టులు లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకొనే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది. ఇది అమల్లోకి వస్తే భారత్, చైనా, స్లొవేకియా, హంగరీ, అజర్బైజాన్ వంటి దేశాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. గతంలో ఈ టారిఫ్‌లను 500శాతం వరకు ఉండాలని ట్రంప్ సర్కార్ ప్రతిపాదించింది. ఆ తర్వాత పశ్చిమాసియా ఉద్రిక్తతలు వంటి అంతర్జాతీయ పరిణామాలతో సుంకాల పరిమితిని సవరించి 100 శాతానికి తగ్గించారు.

# భారత్‌లోనే 'రఫేల్' తయారీ

## - సుముఖంగా ఫ్రాన్స్

దేశీయ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. భారత వాయుసేన కోసం తలపెట్టిన రూ.3.25 లక్షల కోట్ల మెగా రఫేల్ డీల్‌లో భాగంగా అందించాల్సిన 114 యుద్ధ విమానాల్లో 94 జెట్లను భారత్‌లో తయారు చేసేందుకు ఫ్రాన్స్ సంసిద్ధత వ్యక్తం చేస్తూ అధికారిక ప్రతిపాదన సమర్పించింది. ఇది కార్యరూపం దాలిస్తే ఫ్రాన్స్ వెలుపల రఫేల్ యుద్ధ విమానాలు తయారవడం ఇదే తొలిసారి కానుంది. భారత్ ఈ ఏడాది మే నెలలో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన లెటర్ ఆఫ్ రిక్వెస్ట్ (ఎల్‌వోఆర్)ను ఫ్రాన్స్‌కు పంపింది. దానికి ప్రతిస్పందనగా ఆ దేశం తాజాగా ఈ పూర్తిస్థాయి ప్రతిపాదనను భారత్‌కు సమర్పించింది.

దీనిలో భారత్‌లో తయారీ, సాంకేతికత బదిలీ, స్వదేశీ ఆయుధాల అనుసంధానానికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. ప్రస్తుతం రక్షణ మంత్రిత్వ శాఖ, వాయుసేనకు చెందిన అక్విజిషన్ విభాగం ఈ ప్రతిపాదనను నిశితంగా పరిశీలిస్తున్నాయని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. కాగా, ఫ్రాన్స్ ప్రతిపాదనల్లో ముఖ్యమైనది తాను అందించాల్సిన 114 రఫేల్ యుద్ధ విమానాల్లో 94 జెట్లను భారత్‌లోనే స్థానిక సంస్థల భాగస్వామ్యంతో తయారు చేయడం. ఈ ప్రాజెక్ట్‌లో దసో



ఏవియేషన్‌తోపాటు ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థలైన ఎంబీడీఏ, సాఫ్రాన్, థేల్స్ కూడా భాగస్వామ్యం కానున్నాయి. ఈ ప్రాజెక్టు భారత ఏరోస్పేస్ రంగానికి గొప్ప ఊపునిస్తుందని.. టాటా, ఎల్ అండ్ టీ వంటి భారతీయ కంపెనీలు, ఇతర దేశీయ రక్షణ రంగ సంస్థలకు అపారమైన అవకాశాలు కల్పిస్తుందని భావిస్తున్నారు.

# అనిల్ మేనన్ స్పేస్‌వాక్

భారత సంతతికిచెందిన అమెరికన్ వ్యోమగామి అనిల్ మేనన్ శుక్రవారం విజయవంతంగా స్పేస్‌వాక్ నిర్వహించారు. మరో ఆస్ట్రోనాట్ జెస్సికా మెయిర్‌తో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) లోని పవర్ ఛానల్‌కు ఒక మోడిఫికేషన్ కిట్‌ను అమర్చారు. దీనివల్ల ఈ కేంద్రానికి మరిన్ని సౌరఫలకాలను అమర్చుకోవచ్చు. దాదాపు ఆరున్నర గంటలపాటు ఈ స్పేస్ వాక్‌సాగింది. ఈమధ్యలో స్వల్పవిరామంలో అనిల్, జెస్సికాల మధ్య సరదా సంభాషణ జరిగింది. "అనిల్..మీరు చందమామను చూడొచ్చు" అని జెస్సికా పేర్కొన్నారు. దానికి అనిల్ స్పందిస్తూ.. "నాకు కుడివైపున చంద్రుడిని చూస్తున్నా. నాకు అక్కడ భావి చందమామ ఆవాసం కనిపిస్తోంది" అని వ్యాఖ్యానించారు. ఈనెల 13న ఈ ఇద్దరు వ్యోమగాములు మరోసారి స్పేస్‌వాక్ నిర్వహిస్తారు.



# పెరిగిన ధరలపై... పాక్‌లో మిన్నంటిన ప్రజాగ్రహం

పాకిస్థాన్‌లో నిత్యావసరాల ధరలు, పెట్రోల్ ధరలు పెను భారంగా మారడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. వేలమంది వీధుల్లోకి వచ్చి నిరసన తెలియజేస్తున్నారు. ఇటీవల పెట్రోల్‌పై విధించిన లెవీని పాక్ ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జమాత్ ఏ ఇస్లామీ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జాతీయ రహదారులు, రోడ్లపై ధర్నాలు,ర్యాలీలతో హోరెత్తించారు. కరాచీ, లాహోర్, పెషావర్, కెట్టా, ఇస్లామాబాద్ వంటి నగరాల్లో భారీ నిరసన ప్రదర్శనలు జరిగాయి. పెట్రోల్‌పై విధించిన లెవీని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న పన్ను విధానాలపై జమాత్ ఏ ఇస్లామీ చీఫ్ నయీముర్ రెహ్మాన్ మండిపడ్డారు. పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు, ఇతర కేబినెట్ మంత్రులకు గట్టివార్నింగ్ ఇచ్చారు. 'ఈ ప్రభుత్వం, అంతకుముందున్న ప్రభుత్వం.. ఇలా అందరూ ఈ పరిస్థితికి బాధ్యులు. ఈ లెవీని అస్సలు ఒప్పుకోము. ప్రధాని, కేబినెట్ మంత్రులూ..మీరు వెనక్కు తగ్గాల్సిందే. లేవీని తొలగించాల్సిందే' అని తేల్చి చెప్పారు. మార్చి నెల నుంచీ దాదాపు ప్రతివారం పెట్రోల్ ధరలను పాక్ ప్రభుత్వం పెంచుతూ వెళుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు ధరలు ఆకాశాన్నంటడంతో పొదుపు చర్యలు పాటిస్తూనే పెట్రోల్ ధరలనూ పెంచుతోంది. ఈ నేపథ్యంలో పాక్‌లో జనాగ్రహం మిన్నంటింది. ఆర్థికంగా గడ్డు పరిస్థితుల్లో ఉన్న పాక్ ప్రస్తుతం ఐఎమ్ఎఫ్ ఇచ్చిన అప్పులతో నెట్టుకొస్తోంది. రుణాలు ఇచ్చినందుకు ప్రతిగా పొదుపు చర్యలు చేపట్టాలని, పన్నులు పెంచాలని, ప్రైవెటీకరణను ప్రోత్సహించాలని ఐఎమ్ఎఫ్ అనేక షరతులు విధించింది. ఈ నేపథ్యంలో లెవీ తొలగింపునకు ఐఎమ్ఎఫ్ ఒప్పుకోదని పాక్ ప్రధాని చేసిన వ్యాఖ్యలను జమాత్ చీఫ్ తోసిపుచ్చారు.




# అమెరికా అటార్నీ జనరల్‌గా ట్రంప్ మనిషి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు దేశీయంగా కీలక విజయం దక్కింది. ఆయన మాజీ వ్యక్తిగత న్యాయవాది టాడ్ బ్లాంచ్ అమెరికా అటార్నీ జనరల్‌గా నియమితులయ్యారు. బ్లాంచ్ నియామకానికి సంబంధించి శనివారం జరిగిన ఓటింగ్‌లో 50-49 ఓట్ల తేడాతో అమెరికా సెనేట్ ఆమోదం తెలిపింది.

యూఎస్ ప్రెసిడెంట్‌గా ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టాక న్యాయ శాఖకు సంబంధించి ఆయన విధానాలను మరింత దూకుడుగా అమలు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో అటార్నీ జనరల్‌గా బ్లాంచ్ నియమితులవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే ఆయన తాత్కాలిక అటార్నీ జనరల్‌గా న్యాయశాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పుడు సెనేట్ ఆమోదంతో అధికారికంగా ఆ పదవిని చేపట్టనున్నారు. అయితే..బ్లాంచ్ నియామక ప్రక్రియ సాఫీగా ఏం సాగలేదు. ట్రంప్‌తో ఆయనకున్న సన్నిహిత సంబంధాలు, న్యాయశాఖ స్వతంత్రతపై ఆందోళనలు, వివాదాస్పద 'యాంటీ-వెపనైజేషన్ ఫండ్'వ్యవహారం,తదితర అంశాలపై సొంతపార్టీ నేతలే అనేకఅభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. చివరకు ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు బ్లాంచ్‌కు వ్యతిరేకంగా ఓటేశారు కూడా. అయితే.. తనపై ఉన్న ఆ అభ్యంతరాలను తొలగించేందుకు బ్లాంచ్ పలుకీలక హామీలనుఇచ్చారు. ట్రంప్, ఆయన మద్దతుదారులకు ప్రయోజనం చేకూర్చేలా తయారు చేసిన సుమారు 1.8బిలియన్ డాలర్ల'యాంటీ -వెపనైజేషన్ ఫండ్'ను విత్‌డ్రా చేసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ట్రంప్, ఆయన కుటుంబ సభ్యులకు ట్యాక్స్ ఆడిట్‌ల నుంచి రక్షణ కల్పించే వివాదాస్పద ఒప్పందాన్ని కూడా పరిమితం చేసేందుకు అంగీకరించారు. కాగా.. బ్లాంచ్ గతంలో న్యూయార్క్‌లో ఫెడరల్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. ట్రంప్ క్రిమినల్ కేసుల్లో ఆయనతరఫున ప్రధానన్యాయవాదిగా వ్యవహరించారు. దీంతో ట్రంప్ పట్ల ఆయన విధేయతపై డెమోక్రాట్ల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలువెల్లువెత్తాయి. అయితే.. ఆయనకు ఉన్న న్యాయపరమైన అనుభవం కలిసొస్తుందనే నమ్మకంతో రిపబ్లికన్లు సమర్థించారు.



## ఇకచాలు.. ఇరాన్‌తో యుద్ధం ముగిద్దాం

గత ఐదు నెలలుగా ఇరాన్‌తో సాగిస్తోన్న యుద్ధం నుంచి ఇక బయటపడదామని అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ జనరల్ డాన్ కేన్ కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఈ యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు తరిగిపోతున్నాయని పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘర్షణలకు త్వరగాముగింపు పలకాలనిస్వదేశంలో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇరాన్‌తో యుద్ధం నుంచి ఇకనైనా బయటపడాలని.. లేదంటే ప్రతికూల ఫలితాలను ఎదుర్కోవాల్సి వస్తుందని డాన్ కేన్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధం స్వల్పకాలికంగా ఉండాల్సింది.. ఇప్పటికే అది ఆ దశను దాటేసింది. పశ్చిమాసియలో ఘర్షణలు తీవ్రతరం చేయడానికి మనకు అందుబాటులో ఉన్న సైనిక చర్యలు ప్రతికూల ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. కేవలం వైమానిక శక్తితోనే నిర్దేశిత లక్ష్యాలను మనం సాధించలేం. అందుకే ఇకనైనా, ఈ యుద్ధం నుంచి బయటకు వచ్చే మార్గాలను అన్వేషించాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారులకు డాన్ కేన్ ప్రైవేటుగా చెప్పినట్లు తెలుస్తోంది. ఇరాన్ లో భూతల దాడులకు విముఖత చూపుతోన్న అధ్యక్షుడు ట్రంప్.. దానికి బదులుగా వైమానిక దాడులను మరింతగా పెంచుతామని ఇటీవల కాలంలో పదే పదే ప్రకటనలు చేస్తున్నారు. ఈ హెచ్చరికలతో ఇరాన్ ను ఒప్పందానికి తీసుకురావొచ్చని ఆయన విశ్వసిస్తున్నారు. అయితే, సుదీర్ఘకాలంగా వైమానిక దాడులు చేపడుతుండటంతో అగ్రరాజ్య ఆయుధ నిల్వలు భారీగా తగ్గిపోతున్నాయి. ఇప్పటికే 80 శాతం మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ ఇంటర్సెప్టర్లు, దాదాపు సగం పేట్రియాట్ క్షిపణులు కరిగిపోయినట్లు ఇటీవల కథనాలు వచ్చాయి.



చైతన్యరథం

# పడిక్కల్ సెంచరీ, జడేజా హాఫ్ సెంచరీ

**- చివర్లో గుర్నూర్ బ్రార్ మెరుపులు**

**- శ్రీలంక ఎలెవన్‌కు భారత్ దీటైన జవాబు**





వార్మప్ మ్యాచ్‌లో శనివారం రెండో రోజు ఆట ముగిసేసరికి దేవదత్ పడిక్కల్ భారీ శతకం, రవీంద్ర జడేజా హాఫ్ సెంచరీ, గుర్నూర్ బ్రార్ మెరుపుల కారణంగా భారత జట్టు 357/6 స్కోరుతో నిలిచింది. అంతకు ముందు శ్రీలంక ఎలెవన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌ను ఓవర్‌నైట్ స్కోరు 363/8 వద్దనే డిక్లేర్ చేసింది.

తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్లలో యశస్వి జైస్వాల్ డకౌట్ కాగా.. కెప్టెన్ కేఎల్ రాహుల్ 40 పరుగులతో రాణించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన దేవదత్ పడిక్కల్ 121 బంతుల్లో శతకం పూర్తి చేసుకుని రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన వికెట్ కీపర్ బ్యాటర్లు రిషభ్ పంత్ (2), ధ్రువ్ జురెల్ (1) పూర్తిగా విఫలమయ్యారు. ఆ తరుణంలో నాలుగో స్థానంలో వచ్చిన స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు.. మరో స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మానవ్ సుతార్ తోడయ్యాడు. జడ్డూ 117 బంతుల్లో 63 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్ గా పెవిలియన్ చేరగా.. మానవ్ 90 బంతుల్లో 41 పరుగులు చేశాడు. అయితే, అసంక మనోజ్ బౌలింగ్లో లెగ్ బిఫోర్ వికెట్‌గా మానవ్ వెనుదిరిగాడు.

**గుర్నూర్ బ్రార్ మెరుపులు**

ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ వచ్చి 15 బంతులు ఎదుర్కొని ఒకే ఒక్క పరుగు చేసి రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. మహ్మద్ సిరాజ్ 8 బంతుల్లో ఒక్క పరుగు చేసి పెవిలియన్ చేరాడు. ఆల్‌రౌండర్ సారాంశ్ జైన్ 22 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగగా... గుర్నూర్ బ్రార్ మెరుపులు మెరిపించాడు. రెండో రోజు చివరి ఓవర్‌లో శ్రీలంక స్పిన్నర్ దిలుమ్ సుదీర బౌలింగ్‌కు రాగా.. తొలి బంతికి దేవదత్ పడిక్కల్ సింగిల్ తీసి గుర్నూర్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. ఆ తర్వాత సుదీర వేసిన వరుస బంతుల్లో గుర్నూర్ రెండు భారీ సిక్సర్లు బాదాడు. తర్వాతి బంతికి సింగిల్ తీసే అవకాశం ఉన్నా గుర్నూర్ దాన్ని తిరస్కరించాడు. ఆ తర్వాత మిగిలిన రెండు బంతులను కూడా సిక్సర్లుగా మలచి ఆ ఓవర్‌ను ఘనంగా ముగించాడు. ఈ విధంగా ఒకే ఓవర్లో ఐదు బంతుల్లోనే 4 సిక్సర్లు బాది లంక బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 18 బంతుల్లోనే 36 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన గుర్నూర్ బ్రార్, జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు.

వరుస విరామాల్లో ఆటగాళ్లు పెవిలియన్ చేరిన తర్వాత పడిక్కల్ మళ్లీ బ్యాటింగ్ కు దిగాడు. 103 పరుగులతో తిరిగి బ్యాటింగ్ మొదలుపెట్టిన పడిక్కల్.. ఆట ముగిసేసరికి మొత్తంగా 164 బంతులు ఎదుర్కొని 142 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్ లో 18 ఫోర్లు ఉన్నాయి.

**ఆరు పరుగుల తేడా**

ఈ క్రమంలో రెండో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా 90 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. పడిక్కల్ 142 పరుగులతో ఉండగా.. బ్రార్ 18 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాది 36 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంక బౌలర్లలో రమేశ్ మెండిస్ 2, అసంక మనోజ్ 2, కేసర నువాంత, విశ్వ ఫెర్నాండో ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక క్రికెట్ ఎలెవన్ కంటే కేవలం ఆరు పరుగులు వెనుకబడి ఉంది. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు ఆదివారం చివరి రోజు.

## సుదర్శన్ అవుట్.. పడిక్కల్‌కు చోటు?


శ్రీలంకతో రెండు టెస్టుల ముంగిట టీమిండియాను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాల కారణంగా సిరీస్కు దూరమయ్యారు. తాజాగా సాయి సుదర్శన్ కూడా శ్రీలంకతో మ్యాచ్‌లకు అందుబాటులో లేకుండా పోయాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న సుదర్శన్ కాలి వేలి గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో అతడిని సిరీస్ నుంచి తప్పించారు. సుదర్శన్ స్థానంలో త్వరలో మరొకరిని సెలక్టర్లు ఎంపిక చేయనున్నారు.

ఆగస్టు 15న గాల్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుండగా, సుదర్శన్ స్థానంలో దేవదత్ పడిక్కల్‌కు అవకాశం లభించే అవకాశం ఉంది. కొలంబోలో శ్రీలంక ఎలెవెన్‌తో జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో పడిక్కల్ అద్భుత శతకంతో మెరిసి జట్టు యాజమాన్యం దృష్టిని ఆకర్షించాడు. బీసీసీఐ సెలెక్టర్లు త్వరలోనే సుదర్శన్ స్థానంలో తుది ఆటగాడి పేరును అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం.

ఇప్పటి వరకు సుదర్శన్ భారత్ తరఫున 7 టెస్టులు ఆడి, మూడు అర్ధశతకాల సాయంతో 383 పరుగులు చేశాడు. చివరగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో పాల్గొన్నాడు. అతడి గైర్హాజరీలో పడిక్కల్ మూడో స్థానంలో తన ప్రతిభను చాటుకునేందుకు మంచి అవకాశం దక్కిందని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## జావెలిన్ త్రోలో ఆశిశ్ అద్భుతం

భారత యువ అథ్లెట్ ఆశిశ్ యాదవ్ అద్భుతం చేశాడు. వరల్డ్ అండర్- 20 ఛాంపియన్ షిప్స్ జావెలిన్ త్రో విభాగంలో రజతం సాధించాడు. పదేళ్ల కిందట నీరజ్ చోప్రా ఇదే ఈవెంట్లో స్వర్ణం సాధించాడు. ఆ తర్వాత ఇప్పుడు ఆశిశ్ పతకం సొంతం చేసుకుని ఈ ఘనత సాధించిన రెండో భారత అథ్లెట్‌గా నిలిచాడు. ఈ 19 ఏళ్ల యువ అథ్లెట్ గట్టిపోటీ ఉన్నా మెరుగైన ప్రదర్శనే చేశాడు. దక్షిణాఫ్రికా అథ్లెట్ జాన్ హెడ్రిక్ హైమన్స్ 80.50 మీటర్ల దూరం విసిరి స్వర్ణం దక్కించుకున్నాడు. ఆశిశ్ 74.09 మీ.తో రెండో స్థానంలో నిలిచి రజతం సాధించాడు.




డొమినికాకు చెందిన అడ్డిసన్ జేమ్స్ (73.89 మీ) మూడో స్థానంతో కాంస్యం అందుకొన్నాడు. యాదవ్‌కు తొలి నుంచీ గట్టి పోటీనే ఎదురైంది. మొదటి రౌండ్లో 69.96 మీ. విసిరాడు. మూడో త్రోలో 74.09 మీ. విసిరి తన సీజన్ బెస్టు నమోదు చేశాడు. ఓ అంతర్జాతీయ వేదికపై జూనియర్ లెవల్లో ఆశిశ్‌కు ఇదే తొలి పతకం కావడం గమనార్హం.

## ఫిఫా వరల్డ్‌కప్‌లో మెస్సీ హత్యకు కుట్ర?

ఫిఫా ప్రపంచ కప్ 2026లో అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీకి భద్రతా ముప్పు ఎదురైనట్లు ఓ నివేదిక వెల్లడించింది. స్పెయిన్‌కు చెందిన ఓ పత్రిక పలు షాకింగ్ విషయాలను ప్రచురించింది. అందులో మెస్సీ, అర్జెంటీనా జట్టు లక్ష్యంగా బాంబు బెదిరింపులు, ఆటగాళ్లను వెంబడించడం, ఆన్‌లైన్ వేధింపులు వంటి ఘటనలు జరిగినట్లు పేర్కొంది. మెస్సీని లక్ష్యంగా చేసుకుని ఓ వ్యక్తి తీవ్ర హెచ్చరిక చేసినట్లు నివేదికలో వెల్లడైంది. 'నేను నడుచుకుంటూ అట్లాంటా స్టేడియంలోకి వెళ్తా. నాలుగు బాంబులు నా శరీరానికి పెట్టుకుని వెళ్లి మెస్సీని పేల్చేస్తా' అని అతడు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ బెదిరింపును భద్రతా సంస్థలు అత్యంత తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.



ఇదే సమయంలో డల్లాస్ విమానాశ్రయానికి వచ్చిన ఓ ఫోన్ కాల్‌పైనా అధికారులు దర్యాప్తు చేసినట్లు నివేదిక తెలిపింది. తాము ముగ్గురం స్టేడియం వైపు వెళ్తున్నామని, తమ వద్ద నాటు బాంబులు, తుపాకీలు ఉన్నాయని కాల్ చేసిన వ్యక్తి చెప్పినట్లు పేర్కొంది. పోలీసులు, ఫుట్‌బాల్ ఆటగాళ్లే తమ లక్ష్యమని చెప్పడంతో భద్రతా సంస్థలు అప్రమత్తమైనట్లు సమాచారం. మెస్సీతో పాటు పోర్చుగల్ స్టార్ ప్లేయర్ క్రిస్టియానో రొనాల్డో కూడా ప్రపంచకప్ సందర్భంగా భద్రతా ఆందోళనలను ఎదుర్కొన్నట్లు నివేదిక పేర్కొంది. జూన్ 14న రొనాల్డో బస చేసే ప్రదేశానికి సంబంధించిన వివరాలను ఓ అనుమానాస్పద వ్యక్తి తెలుసుకునేందుకు ప్రయత్నించినట్లు ఫిఫా ఉద్యోగి అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. టొరంటో, హ్యూస్టన్, మియామీలోనూ ఇలాంటి ఘటనలు నమోదైనట్లు పేర్కొంది.

మరోవైపు ఫ్రాన్స్‌కు చెందిన రిఫరీ ఫ్రాంకోయిస్ లెటెక్సియర్‌కు కూడా భారీగా బెదిరింపు సందేశాలు వచ్చినట్లు సమాచారం. టోర్నీ సమయంలో ఆయనకు వాట్సాప్‌లో దాదాపు 6 వేల బెదిరింపు సందేశాలు వచ్చినట్లు నివేదికలో వెల్లడైంది. ప్రపంచకప్ సందర్భంగా ఆటగాళ్లు, రిఫరీలు, ఇతర అధికారుల భద్రత కోసం ఎఫ్‌బీఐ, అంతర్జాతీయ పోలీసు సహకార సంస్థ ఆధ్వర్యంలో సంయుక్త భద్రతా వ్యవస్థ పనిచేసినట్లు సమాచారం.

## వన్డే క్రికెట్‌లో రషీద్ కొత్త చరిత్ర

అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ వన్డే క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్లో మూడుసార్లు ఆరు వికెట్ల ప్రదర్శన చేసిన తొలి స్పిన్నర్‌గా రికార్డు సృష్టించాడు. బ్రెడీ క్రికెట్ క్లబ్ వేదికగా ఐర్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో రషీద్ ఖాన్ (6/34) అదరగొట్టి ఈ ఘనత అందుకున్నాడు. గతంలో 2017 మార్చి 17న గ్రేటర్ నోయిడాలో ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 9.3 ఓవర్లలో 43 పరుగులు ఇచ్చిన రషీద్ 6 వికెట్లు సాధించాడు. అదే ఏడాది జూన్ 9న గ్రోస్ ఐస్లెట్‌లో వెస్టిండీస్‌పై 18 పరుగులే ఇచ్చి ఏకంగా 7 వికెట్లు పడగొట్టాడు.



గతంలో శ్రీలంకు చెందిన అజంత మెండిస్, వానిందు హసరంగ, అకిల ధనంజయ, ఇమ్రాన్ తాహిర్ (సౌతాఫ్రికా), షాహిద్ అఫ్రిది (పాకిస్థాన్), సందీప్ లామిచానే (నేపాల్) వన్డేల్లో రెండేసిసార్లు ఆరు వికెట్లు సాధించారు. ఇప్పుడు ఈ స్పిన్నర్లందరినీ అధిగమించిన రషీద్ ఖాన్ కొత్త రికార్డు సృష్టించాడు. ఇక ఓవరాల్‌గా వన్డేల్లో అత్యధికసార్లు ఆరు వికెట్లు తీసిన రికార్డు పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ వకార్ యూనిస్ పేరిట ఉంది.

యూనిస్ తన కెరీర్‌లో ఆరుకు పైగా వికెట్లను మొత్తం మొత్తం ఐదుసార్లు పడగొట్టాడు. ఇప్పటివరకు 121 వన్డేలు ఆడిన రషీద్, తన గత రెండు ఆరు వికెట్ల ప్రదర్శనలను ఐర్లాండ్‌పైనే నమోదు చేశాడు. వకార్ కూడా తన కెరీర్‌లో న్యూజిలాండ్‌పై రెండు సార్లు ఆరు వికెట్ల ప్రదర్శనలు సాధించాడు.

## కొరియన్ ఓపెన్ ఫైనల్‌కు అస్మిత

భారత యువ షట్లర్ అస్మిత చాలిహా అదరగొట్టేస్తోంది. తన తొలి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టోర్నీలో ఫైనల్‌కు చేరుకుంది. కొరియా మాస్టర్స్ 300లో మరో భారత షట్లర్ రక్షిత రామరాజ్‌పై అస్మిత విజయం సాధించింది. చివరి గేమ్ వరకూ వెళ్లిన పోరులో అస్మిత 21-13, 16-21, 21-13 తేడాతో రక్షితపై గెలిచింది. దాదాపు మూడు నెలలపాటు ఆటకు దూరమైన 26 ఏళ్ల అస్మిత గత మేలోనే మైదానంలోకి దిగింది. ప్రతి మ్యాచ్లోనూ అద్భుత ప్రదర్శనతో ఫైనలు చేరుకుంది.




**ఫైనల్ చేరిన హాన్**

మరో వైపు చైనా షట్లర్ కియాన్సి హాన్ ఫైనల్‌కు దూసుకొచ్చింది. మరో సెమీస్లో హాన్ 22-20, 18-21, 21-14 తేడాతో కొరియా ప్లేయర్ గ్రేస్ కిమ్పై విజయం సాధించింది. దీంతో ఆదివారం జరగనున్న ఫైనల్లో భారత షట్లర్ అస్మితతో హాన్ టైటిల్ కోసం తలపడనుంది.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 9 ఆగస్టు 2026 X


# భారత్ కంటే ముందు విదేశాల్లో విడుదల




రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్లో ముందుగా..ఆతర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అను సరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్ర వారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండి యాలో మాత్రం దీపావళి (నవంబర్ 8) రోజే విడుదల చేస్తామని చెప్పారు.

దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శ కత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బడ్జెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్ బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణా సురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తు న్నారు. ఆస్కార్ విజేతలు ఏ.ఆర్. రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇండియాలో ధర్మ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, ఓవర్సీస్ హక్కులను సోనీ పిక్చర్స్ దక్కించుకుంది. సంగీత హక్కులను టీ-సిరీస్ రూ. 75 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.

# 'ది ఒడిస్సీ' వసూళ్ల సునామీ!





హాలీవుడ్ స్టార్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన తాజా విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో (దాదాపు రూ.9,500 కోట్లకు పైగా) అడుగు పెట్టింది.

క్రిస్టోఫర్ నోలన్ కెరీర్లో 1 బిలియన్ మార్కును అందుకున్న మూడో చిత్రంగా 'ది ఒడిస్సీ' నిలిచింది. అంతకుముందు ఆయన దర్శకత్వం వహించిన 'ది డార్క్ నైట్ (1,008 బిలియన్), 'ది డార్క్ నైట్ రైజెస్' (1.08 బిలియన్) ఈ ఘనత సాధించాయి. గతేడాది వచ్చిన 'ఓపెన్‌హైమర్' ఈ మార్కుకు కాస్త దూరంలో ఆగిపోయింది. కాగా, ఈ వీకెండ్ ముగిసేసరికి 'ది ఒడిస్సీ' నోలన్ కెరీర్లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్క ఐమాక్స్ స్క్రీన్ల నుంచే ఏకంగా 257 మిలియన్ డాలర్ల వసూళ్లు (దాదాపు రూ.2,445 కోట్లు) రావడం విశేషం. త్వరలోనే ఐమాక్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ ఇది నిలవనుంది.

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన చైనాలో ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. చైనా వ్యాప్తం గా దాదాపు 800 ఐమాక్స్ స్క్రీన్లతో పాటు వేలాది సాధారణ స్క్రీన్లలో అత్యంత భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మరిన్ని రికార్డులను తిరగరాయడంఖాయంగా కనిపిస్తోంది.

# ది ప్యారడైజ్.. టీజర్ రీ రిలీజ్




సాధారణంగా సినిమాలకు రీ రిలీజ్‌లు ఉంటాయి. అయితే ది ప్యారడైజ్ సినిమా టీజర్‌ను కూడా రీ రిలీజ్ చేయాల్సి వచ్చింది. నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న ది ప్యారడైజ్ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. దసరా తరువాత శ్రీకాంత్ ఓదెల – నాని కాంబోలో వస్తోన్న చిత్రం కావడంతో కచ్చితంగా ఈ సినిమా పక్కా హిట్ అవుతుందని అటు అభిమానులు, ఇటు సినీ వర్గాలు అంచనావేస్తున్నాయి. రీసెంట్ గా ఈ సినిమా టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చకు దారితీసింది. టీజర్‌ను కట్ చేసిన విధానం వల్ల అసలు కథేంటో, నాని ఏం మాట్లాడుతున్నాడో సాధారణ ప్రేక్షకుడికి ఏమాత్రం అర్థం కాలేదు. దీంతో ఎవరికీ అర్థం కాని టీజర్ అంటూ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ వచ్చాయి. డైలాగ్స్ ఇంత ఫాస్ట్‌గా ఉంటే అసలు ఆడియన్స్‌కి ఎలా కనెక్ట్ అవుతుందని, పాత్రలోని ఇంటెన్సిటీ చూపించే క్రమంలో స్పష్టతను పూర్తిగా విస్మరించారనే విమర్శలు వచ్చాయి. టీజర్‌లోని కట్, డైలాగ్ డెలివరీ వేగంపైనే ప్రధానంగా సాగుతోంది. టీజర్‌లో నాని చెప్పిన తెలంగాణ యాస డైలాగులు అత్యంత వేగంగా రావడం, నేపథ్య సంగీతం హోరులో ఆ భాష స్పష్టంగా అర్థం కాకపోవడంతో ప్రేక్షకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో నిర్మాతలు నష్ట నివారణ చర్యలు ప్రారంభించారు. సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్ ని సీరియస్ గా తీసుకుని వెంటనే టీజర్ ని రీ-ఎడిట్ చేసి మళ్లీ రీ-రిలీజ్ చేశారు. ఇక ఈ రీ రిలీజ్ టీజర్ లో డైలాగ్స్ అర్థం అవ్వడంతో పాటు కొద్దిగా మ్యూజిక్ హోరు కూడా తగ్గింది. దీంతో కొంచెం అయినా ట్రోల్స్ తగ్గుతాయనేది మేకర్స్ అనుకున్నారు ఆలోచన.

# 'శ్రీనివాస మంగాపురం' ఫలితానికి నాదే బాధ్యత!



తాజాగా విడుదలైన 'శ్రీనివాస మంగాపురం' సినిమా ఫలితానికి పూర్తి బాధ్యత తనదేనని దర్శకుడు అజయ్ భూపతి సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు అజయ్ భూపతి ఎక్స్ లో ఓ పోస్ట్ పెట్టారు. అందులో 'శ్రీనివాసమంగాపురం నాకు ఎంతో ప్రత్యేకమైన సినిమా. ఈ సినిమా నాకు ఎన్నో అనుభూతులను, జ్ఞాపకాలను అందించింది. వాటిని నేను ఎప్పటికీ ఎంతో అపురూపంగా గుర్తుంచుకుంటాను. జయకృష్ణ, రాషాలతో కలిసి పనిచేస్తున్నప్పుడు కొత్తవాళ్లతో పనిచేస్తున్నట్టుగా ఎప్పుడూ అనిపించలేదు. వారు తమ బెస్ట్ ఇచ్చారు. అశ్వినీదత్‌తో కలిసి పనిచేయడం కూడా ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. కిరణ్‌కి కూడా ధన్యవాదాలు. ఈ సినిమా ఫలితానికి పూర్తి బాధ్యత నాదే. నేను త్వరలోనే మళ్లీ పైకి వస్తాను. మీ అందరికీ నచ్చే సినిమాతో తిరిగి వస్తాను. మొత్తం నటీనటులు, సాంకేతిక సిబ్బంది, చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

'శ్రీనివాస మంగాపురం' సినిమాతో కృష్ణ మనవడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం అయ్యాడు. అలానే రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని కూడా ఇదే సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. మోహన్ బాబు ఇందులో జయకృష్ణ తాతగా కీలక పాత్రను పోషించాడు. నటీనటులు బాగానే చేసినా, కథలో కొత్తదనం లేకపోవడం ఈ సినిమా ఫెయిల్ అయ్యింది. ఈ సినిమా విడుదలైన తర్వాత జయకృష్ణను యాక్సెప్ట్ చేసిన అభిమానులకు ఆదిశేషగిరి రావు కృతజ్ఞతలు తెలిపారు. సినిమా జయాపజయాలను మనసులోకి తీసుకోకుండా ముందుకు సాగాలని ఆయన జయకృష్ణకు హితవు పలికారు.

### మోహన్‌లాల్‌కు వీసా కష్టాలు

# ఆస్ట్రేలియా షో వాయిదా

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ కు ఆస్ట్రేలియా వీసా సకాలంలో రాకపోవడంతో సిడ్నీలో జరగాల్సిన ఆయన లైవ్ షో వాయిదా పడింది. ఆస్ట్రేలియాలోని నార్వెస్ట్ కన్వెన్షన్ సెంటర్లో శనివారం 'పైకిట్టు ఎంధ పరిపాడి' అనే కార్యక్రమంలో మోహన్ లాల్‌తో పాటు పలువురు హాజరు కావాల్సివుంది. కానీ, వీసా మంజూరు ప్రక్రియలో అనూహ్య జాప్యం కారణంగా ఆయన ఆస్ట్రేలియా వెళ్లలేకపోయారు.దీంతో నిర్వాహకు లు ఈ షోను వాయిదా వేశారు. ప్రస్తుతం వీసా కోసం ఎదురుచూస్తూ సింగపూర్‌లో ఉన్న మోహన్‌లాల్.. ఆస్ట్రేలియాలోని తన అభిమాను లకు సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు చెప్తూ ఓ వీడియో పోస్ట్ చేశారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఈ కార్యక్రమం అనుకున్న సమ యానికి జరగకపోవడం తనను ఎంతో బాధించిం దని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఇదెలా జరిగిందో నాకు తెలియదు. సాంకేతిక లోపం కావచ్చు. కానీ దీనికి నేనే పూర్తి బాధ్యత వహిస్తు న్నాను. అభిమానులు నన్ను క్షమించాలి. నా బృందంలోని పలువురు సభ్యులు ఇప్పటికే సిడ్నీకి చేరుకున్నారు. వీసా రాకపోవడం వల్లే నేను వెళ్లలేకపోయానని వీడియోలో ఆయన పేర్కొన్నారు.

వీసా మంజూరు ప్రక్రియలో జరిగిన అనూహ్య జాప్యం వల్లే ఈ షోను వాయిదా వేసినట్లు 'కాయల్ ఈవెంట్స్' స్పష్టం చేసింది. షోలో పాల్గొనాల్సిన ఇతర కళాకారులు, సిబ్బంది ఇప్పటికే సిడ్నీ చేరుకున్నారు. మోహన్‌లాల్ లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించలేము. ప్రస్తుతానికి దీన్ని వాయిదా వేసి, త్వరలోనే ఈ షోకు సంబంధించిన కొత్త తేదీలను ప్రకటిస్తామని వెల్లడించింది.

# 14 నుంచి ఓటీటీలో 'భారత్ భాగ్య విధాత'

26/11 ముంబై ఉగ్రదాడుల నేపథ్యంలో తెరకెక్కిన హిందీ చిత్రం 'భారత్ భాగ్య విధాత' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానుంది. కంగనా రనౌత్, గిరిజా ఓక్, స్మిత తాంబే, తదితరులు నటించిన ఈ చిత్రం ఆగస్టు 14నుంచి జీ5లో ప్రసారం కానుంది.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. మనోజ్ తపాడియా దర్శకత్వం వహించిన ఈ సినిమా థ్రిల్లర్ డ్రామాగా తెరకెక్కింది. పీఈఎన్ స్టూడియోస్, మణికర్ణిక ఫిల్మ్స్, పరమహంస్ క్రియేషన్స్, యూనోయా ఫిల్మ్స్, ఫ్లోటింగ్ రాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి.

దాడుల సమయంలో ముంబైలోని కామా, అల్బ్లెస్ ఆసుపత్రిలో జరిగిన ఘటనలే ఈ చిత్రానికి ప్రధాన కథాంశం. ఉగ్రవాదులు ఆసుపత్రి ప్రాంగణం లోకి ప్రవేశించిన సమయంలో అక్కడ పనిచేస్తున్న వైద్యులు, నర్సులు, వార్డ్ బాయ్స్, క్లీనర్లు, భద్రతా సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రోగులను కాపాడేందుకు ప్రయత్నించారు. సాధారణ ఉద్యోగులుగా ఉన్న వారు.. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించా రు. తమ ప్రాణాలను రక్షించుకోవడం కంటే రోగుల ప్రాణాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న సవాళ్లు,వారి త్యాగం, మానవత్వం, కర్తవ్యనిష్ఠను 'భారత్ భాగ్య విధాత'లో చూపించనున్నారు. ఇప్పటివరకు 26/11 ముంబై దాడులపై అనేక సినిమాలు వచ్చినప్పటికీ,ఆసుపత్రి సిబ్బంది కోణంలో కథను చెప్పడం ఈ చిత్రానికి ప్రత్యేకతగా నిలవనుంది. కంగనా మాట్లాడుతూ..26/11 సమయంలో ఉగ్రవాదానికి ఎదురుగా నిలిచిన ఆరోగ్య కార్యకర్తల వెలుగులోకి రాని కథలను ప్రేక్షకులకుచూపించడం తనకు ఎంతో ముఖ్యమని తెలిపారు. వారి ధైర్యం, కర్తవ్యనిష్ఠ, మానవత్వాన్ని ఈ చిత్రం గుర్తుచేస్తుందని పేర్కొన్నారు.

